# త్రినేత్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:70 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | మంగళవారం , అక్టోబర్,13, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## ఎల్‌నినోను రాజకీయ స్వలాభం కోసం వాడుతున్నారు.. తుమ్మల

హైదరాబాద్,త్రినేత్ న్యూస్: ఎల్.నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అ?న్నారు. ప్రతిపక్షాలు ఈ కరువు సమస్యలను వారి రాజకీయ స్వలాభం కోసం వాడుకుంటున్నాయని ఆరోపించారు. ఈ రోజు సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్లు, రైతుల సదస్సు నిర్వహించారు.రైతులకు అధికారులు వాస్తవ పరిస్థితులను వివరించాలని. ఆరు తడి పంటలు, తక్కువ సమయంలో పండే పంటలు పండించాలని మంత్రి పేర్కొన్నారు. ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీపై అందచేస్తున్నామని రైతులు ఈ యాసంగిలో వరి పంటకు దూరంగా ఉండాలని సూచించారు.

# 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుంది

**ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్ల తొలగిస్తున్నారని ఆరోపణ**

- కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్
- కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్



హైదరాబాద్,త్రినేత్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్ ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు .ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరే కుల ఓట్లను తొలగించడానికి వాడుకుం టోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకు న్నారని ఆయన పేర్కొన్నారు. ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు–బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు–గిరిజనులు–బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

**వెంకటాద్రి యాప్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**రూ.3,222 కోట్లతో తిరుపతిలో భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం**

**అలిపిరి వద్ద యాత్రికుల కోసం సమీకృత టౌన్‌షిప్‌కు శంకుస్థాపన**

**మాస్టర్ ప్లాన్ రహదారులు, టీటీడీ ఉద్యోగుల లేఔట్ పనుల ప్రారంభం**



మిగతాది 2లో

అమరావతి, త్రినేత్ న్యూస్: తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఓ శుభవార్త అందించింది. కొండపైకి వచ్చే యాత్రికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా క్యూలైన్లు, వసతి గదులు, అన్నప్రసాద కేంద్రాలు వంటి ముఖ్య మైన ప్రదేశాలను సులభంగా చేరుకునేందుకు 'వెంకటాద్రి' పేరుతో ఒక నూతన నావిగేషన్ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ప్రత్యేకత ఏమిటంటే, కొండపై ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోయినా ఆఫ్‌లైన్, జీపీఎస్ విధానంలో పనిచేస్తుంది. తెలుగుతో సహా ఐదు భాషల్లో అందుబాటులో ఉన్న ఈ యాప్‌లో, భక్తులకు మార్గనిర్దేశం చేసేందుకు ఏఐ ఆధారిత 'గోవింద' వాయిస్ అసిస్టెంట్ సదుపాయం కూడా ఉంది. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది లొకేషన్‌ను ట్రాక్ చేసే సౌకర్యం కల్పించారు. ఆపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ల నుంచి దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ వెంకటాద్రి యాప్‌ను ఆవిష్కరించిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి సమగ్రాభివృద్ధికి ఉద్దేశించిన మరిన్ని కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా), టీటీడీ సంయుక్తంగా చేపట్టనున్న రూ.3,222 కోట్ల

## ప్రతి నియోజకవర్గంలో ఒక శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలి

- ప్రభుత్వం నిర్ణయించింది: మంత్రి ఆనం
- శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఆలయాలు నిర్మించడమే లక్ష్యమన్న ఆనం
- ప్రతి నియోజకవర్గంలో రూ.5 నుంచి రూ.10 కోట్లతో శ్రీవారి ఆలయం
- 6,700 ఆలయాల్లో దూపదీప నైవేద్యాలకు నెలకు రూ.10,000 జమ



మిగతాది 2లో

అమరావతి, త్రినేత్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా శ్రీవాణి ట్రస్టు ద్వారా 5,000 ఆలయాలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో ఈరోజు జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. పొదలకూరు మండలం మహమ్మదాపురం గ్రామంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్

## ఏ1 గా చార్జ్‌షీట్‌లో తన పేరును తొలగించాలి



హైదరాబాద్,త్రినేత్ న్యూస్: నాంపల్లి ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ వేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో ఏ1 గా చార్జ్‌షీట్‌లో తన పేరును తొలగించాలంటూ పేర్కొన్నారు. నిందితుల జాబితా నుండి తన పేరు తప్పించాలన్నారు. తాను అవినీతి చేసినట్లు ఏసీబీ అధికారులు నిరూపించలేకపోయారని కనుక ఈ కేసు నుండి తనను తప్పించాలని కోరుతూ కేటీఆర్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ విచారణను నాంపల్లి కోర్టు విచారణను వచ్చే నెల కు వాయిదా వేసింది.కాదా ఇదివరకే ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఏసీబీ కోర్టు A1 నిందితుడిగా చేర్చింది. ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్ రెండు సార్లు కోర్టు విచారణకు హాజరయ్యారు.



## సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారు

- ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ

మిగతాది 2లో

## రోజును చక్కగా ప్రారంభించాలి



మిగతాది 2లో

## 'సింహాసనం ఖాళీ చేయండి..

- ప్రజలు వస్తున్నారు'.. శశి థరూర్ సంచలన పోస్ట్!

మిగతాది 2లో

## ఇది ఓట్ల దొంగతనమే

- మంత్రి శ్రీధర్ బాబు
- ఓటర్ల జాబితా సవరణపై ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన
- ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, నేతలు
- సీఈసీని తొలగించాలని డిమాండ్

మిగతాది 2లో



హైదరాబాద్,త్రినేత్ న్యూస్: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియకు వ్యతిరేకం గా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో భారీ నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.



## ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌పై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన..

- చార్జీల తగ్గింపుకు కసరత్తు
- ఆర్టీసీ-మెట్రో పాస్ చార్జీలపై సమీక్ష
- త్వరలో కొత్త ధరలు ప్రకటిస్తామన్న మంత్రి పొన్నం
- ధరలు భారంగా ఉన్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు

మిగతాది 2లో

హైదరాబాద్,త్రినేత్ న్యూస్: హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ–మెట్రో కామన్ పాస్ చార్జీలపై తెలంగాణ ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని నిర్ణయించింది. ప్రస్తుత ధరలు సామాన్యులకు భారంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నాం

**ప్రభుత్వ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు**

- స్థలాన్ని మార్చగలరేమో కానీ ప్రజాగ్రహాన్ని మార్చలేరన్న కాంగ్రెస్
- స్థలం మార్చగలరేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చలేరని వ్యాఖ్య
- ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, గొంతు నొక్కే ప్రయత్నమని ఆరోపణ



మిగతాది 2లో

ఢిల్లీ,త్రినేత్ న్యూస్: ఢిల్లీలో నిరసనల కోసం రామ్‌లీలా మైదానం సహా మూడు కొత్త ప్రాంతాల గుర్తింపు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలాల జాబితా నుంచి తొలగించడంపై రాజకీయ దుమారం రేగింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు తీవ్ర

## రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయి

**| టెండర్లలో భారీ అవకతవకలంటూ ఆరోపణ!**



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.తమ సొంత ప్రభుత్వంలోనే ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరమని ఆయన అన్నారు. మూడు ప్యాకేజీలకు గానూ ఇతర సంస్థల కన్నా రూ.600 కోట్లు తక్కువకు తమ కంపెనీ బిడ్లు దాఖలు చేసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా నిబంధనలు పెట్టి తమను పక్కనపెట్టారని ఆరోపించారు. స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండే శాఖలోనే ఈ దోపిడీ జరగడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు.టెండర్లలో పాల్గొనవద్దని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, అయినా తాము పోటీలో నిలిచామని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు. తమ కంపెనీని అనర్హులుగా ప్రకటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, న్యాయపరంగా సుప్రీంకోర్టు వరకు పోరాడతానని హెచ్చరించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన పరిణామాలనే ఇది గుర్తు చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు ఎవరు చేసినా తప్పేనని, రేవంత్ రెడ్డి చేసినా తాను వ్యతిరేకిస్తానని పేర్కొన్నారు.

## 'సింహాసన్ ఖాళీ కరో కీ జనతా ఆతీ హై'

**| దినకర్ కవితలోని ప్రసిద్ధ పంక్తులను పంచుకున్న శశి థరూర్**

**| 'ఈ ప్రభుత్వం దిగిపోతుంది' అన్న రాహుల్ వ్యాఖ్యను షేర్ చేసిన థరూర్**

**| అక్టోబర్ 10 నాటి నిరసనల్లో హింస జరిగిందని ప్రతిపక్షాల ఆరోపణ**

**| ఢిల్లీలో ర్యాలీకి సిద్ధమైన ఇండియా కూటమి**



**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కూడా ఆ స్వరాన్ని వినిపించారు. ప్రముఖ హిందీ కవి రామ్‌ధారీ సింగ్ దినకర్ రచించిన 'జనతంత్ర్ కీ జన్మ్' కవితలోని ప్రసిద్ధ పంక్తులను సోమవారం సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'సింహాసన్ ఖాళీ కరో కీ జనతా ఆతీ హై' అంటూ ప్రజల శక్తిని గుర్తుచేసే వ్యాఖ్యను పోస్ట్ చేశారు. మరో పోస్టులో రాహుల్ గాంధీ చేసిన 'ఈ ప్రభుత్వం దిగిపోతుంది' అనే వ్యాఖ్యనూ పంచుకున్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ అక్టోబర్ 10న జరిగిన నిరసన సందర్భంగా పోలీసులు హింసకు పాల్పడ్డారని, బీజేపీ కార్యకర్తలు విద్యార్థులు, మహిళలపై దాడులు చేశారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనలను నిరసిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి ఢిల్లీలో ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమైంది. గత వారం రోజులుగా రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ నిరసనలు కొనసాగిస్తోంది.ఇటీవలి నిరసనల్లో శశి థరూర్ చురుగ్గా పాల్గొనకపోవడం గమనార్హం. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఖరికి కొన్ని అంశాల్లో ఆయన మద్దతు పలికారు. ముఖ్యంగా 2025 మేలో భారత్-పాకిస్థాన్ మధ్య నాలుగు రోజుల పాటు సాగిన సైనిక ఘర్షణకు సంబంధించిన 'ఆపరేషన్ సిందూర్' విషయంలో ప్రభుత్వ వైఖరిని సమర్థించారు. అలాంటి థరూర్ ఇప్పుడు ప్రతిపక్షాల నిరసనలకు మద్దతుగా పరోక్షంగా స్పందించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నాం.

మొదటి పేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయం ఏకపక్షమని, ప్రజాస్వామ్యంలో ప్రజలే నిరసన స్థలాన్ని నిర్ణయిస్తారని, ప్రభుత్వం కాదని నేతలు మండిపడ్డారు. ప్రభుత్వం నిరసన స్థలాన్ని మార్చగలదేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని తగ్గించలేదని స్పష్టం చేశారు.సోమవారం ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ, "ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నాం. అందుకే ప్రతిపక్షాలన్నీ కలిసి బారాఖంబా రోడ్డుకు వెళ్తున్నాం. సాధారణంగా బోట్ క్లబ్‌లో నిరసనలు జరుగుతాయి. మీరు నిరసన వేదికలను మార్చవచ్చు, కానీ ప్రజల కోపాన్ని తగ్గించలేరు" అని అన్నారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా స్పందిస్తూ, "దీన్ని ఎలా రద్దు చేస్తారు? ప్రజాస్వామ్యంలో ఎక్కడ నిరసన చేయాలో ఎవరు నిర్ణయిస్తారు? అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా గళం విప్పడానికి భారతదేశంలోని ప్రతి అంగుళం స్వేచ్ఛాయుతమైనదే. ఈ స్వేచ్ఛను మాకు రాజ్యాంగం ఇచ్చింది" అని పేర్కొన్నారు.మరికొందరు కాంగ్రెస్ నేతలు తమదైన శైలిలో వ్యంగ్యంగా విమర్శలు గుప్పించారు. "ప్రభుత్వం ఈ దేశ పౌరులుగా మమ్మల్ని గుర్తించడం లేదు కాబట్టి, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాల్లో ఎక్కడైనా నిరసన స్థలం చూపిస్తే అక్కడికి వెళ్లి నిరసన తెలుపుతాం" అని సందీప్ దీక్షిత్ అన్నారు. హరియాణా ప్రతిపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా మాట్లాడుతూ.. ప్రభుత్వం భయపడిందని, ప్రజల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. "ఢిల్లీ వారి తండ్రి ఆస్తి అన్నట్లుగా.. ఇక ఢిల్లీకి రావద్దని కూడా చెబుతారు" అని ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ విమర్శించగా, "ఇకపై హిమాలయాల శిఖరాలపై నిరసన చేస్తాం" అని మరో ఎంపీ ఇమ్రాన్ మసూద్ వ్యాఖ్యానించారు.హోం మంత్రిత్వ శాఖ కమిటీ సిఫార్సుల మేరకు జంతర్ మంతర్‌ను నిరసనల కోసం నిర్దేశించిన స్థలం జాబితా నుంచి డీ-నోటిఫై చేసినట్లు ఢిల్లీ పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. నిరసనల కోసం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం, బురారీ గ్రౌండ్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్ అనే మూడు కొత్త ప్రదేశాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం కేంద్రం, ప్రతిపక్షాల మధ్య మరో రాజకీయ ఘర్షణకు దారితీసింది.

## ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌పై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన..

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం రోజువారీ కామన్ పాస్‌కు రూ. 400 (మెట్రోకు రూ. 300, ఆర్టీసీకి రూ. 100), నెలవారీ పాస్‌కు రూ. 8,500 (మెట్రోకు రూ. 7,000, ఆర్టీసీకి రూ. 1,500) చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ ధరల నిర్ణయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన సూచన మేరకు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని చార్జీలను పునఃపరిశీలించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.
ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడమేనని, ప్రజలపై అదనపు భారం మోపడం తమ లక్ష్యం కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలు, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశమై అందరికీ అందుబాటులో ఉండేలా ధరలపై సరైన నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ పథకం ద్వారా ప్రయాణికులకు మేలు చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

### ప్రతి నియోజకవర్గంలో ఒక శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలి

మొదటి పేజీ తరువాయి

కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ... రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతి ఆలయానికి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు కేటాయించనున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని 6,700 ఆలయాల్లో దూప, దీప, నైవేద్యాల కోసం అర్చకుల ఖాతాల్లో ప్రతినెలా రూ.10,000 జమ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.35 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. సోమశిల జలాశయం నుంచి పైప్‌లైన్ ద్వారా ఆత్మకూరుకు తాగునీరు సరఫరా చేస్తున్నామని, పట్టణంలో అంబేద్కర్, షాదీ మంజిల్ భవనాలకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని ఆయన అన్నారు.

## ఇది ఓట్ల దొంగతనమే

మొదటి పేజీ తరువాయి

ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ, సుప్రీంకోర్టు వరకు మార్చ్ చేస్తామని ఈ సందర్భంగా నేతలు హెచ్చరించారు.ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ను అడ్డుపెట్టుకుని, తమకు వ్యతిరేకంగా ఉన్న అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తోందని, ఇది ఓట్ల దొంగతనమేనని తీవ్రంగా విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఈసీని పదవి నుంచి తొలగించే వరకు తమ పోరాటం ఆగదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. హిందుస్థాన్ టైమ్స్, పీటీఐ కథనాల ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని రాహుల్ గాంధీ వెల్లడించారు.

# రోజును చక్కగా ప్రారంభించాలి

**| అయినా.. ఈ 7 అలవాట్లతో రోజంతా ఉత్సాహం!**

**| రోజును బాగా ప్రారంభించేందుకు ఉదయం 5 గంటలకే లేవాల్సిన అవసరం లేదంటున్న నిపుణులు**

**| నిద్రలేచిన తర్వాత 10-15 నిమిషాలు ఫోన్‌కు దూరంగా ఉండడం మంచిది**

**| ఉదయపు సహజ వెలుతురులో కొద్దిసేపు గడపితే శరీరంలో ఉత్సాహం**

**| టీ, కాఫీలకు ముందు ఒక గ్లాసు నీళ్లు తాగితే హైడ్రేషన్**

**| మీకు నచ్చిన తేలికపాటి వ్యాయామం చేస్తే మేలు**

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** రోజును చక్కగా ప్రారంభించాలంటే తెల్లవారుజామున 5 గంటలకే నిద్రలేవాలని చాలామంది చెబుతుంటారు. లేవగానే వ్యాయామం చేయడం, ధ్యానం చేయడం, పుస్తకాలు చదవడం వంటి అలవాట్లను పాటించాలని సూచిస్తుంటారు. అయితే ప్రతి ఒక్కరికీ ఈ రొటీన్ సరిపోకపోవచ్చు. రాత్రి ఆలస్యంగా పని చేసేవారు, చదువుకునేవారు, చిన్న పిల్లల బాధ్యతలు ఉన్నవారు తగినంత నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలి. కేవలం 5 గంటలకే లేవాలనే లక్ష్యంతో నిద్రను తగ్గించుకోవడం కంటే, ఉదయాన్ని ప్రశాంతంగా ప్రారంభించే అలవాట్లను అలవరచుకోవడం మంచిది.
మీ జీవనశైలికి సరిపోయే చిన్న చిన్న మార్పులతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. అందుకోసం ఈ ఏడు అలవాట్లను ప్రయత్నించవచ్చు.



### 1. నిద్రలేవగానే ఫోన్ చూడకండి

కళ్లు తెరవగానే ఫోన్ చేతిలోకి తీసుకోవడం చాలామందికి అలవాటు. నోటిఫికేషన్లు చూడటం, సోషల్ మీడియాలో స్క్రోల్ చేయడం, మెసేజ్‌లకు సమాధానాలు ఇవ్వడంతో ఉదయం మొదలవుతుంది. దీనికి బదులుగా నిద్రలేచిన తర్వాత 10-15 నిమిషాలు ఫోన్‌కు దూరంగా ఉండండి. కాసేపు నడవడం, కిటికీలు తెరవడం లేదా ప్రశాంతంగా కూర్చోవడం ద్వారా రోజును హాయిగా ప్రారంభించవచ్చు.

### 2. ఉదయపు వెలుతురులో కొద్దిసేపు గడపండి

నిద్రలేవగానే కిటికీలు తెరిచి సహజమైన వెలుతురు గదిలోకి వచ్చేలా చూడండి. వీలైతే బాల్కనీలో కొద్దిసేపు గడపండి లేదా బయట చిన్నపాటి నడకకు వెళ్లండి. పగటి వెలుతురు శరీరంలోని నేచురల్ స్లీప్ సైకిల్‌కు తోడ్పడుతుంది. దీనివల్ల చురుకుదనం పెరగవచ్చు.

### 3. టీ, కాఫీల కంటే ముందు నీళ్లు తాగండి

ఉదయం టీ లేదా కాఫీ తాగడం చాలామందికి ఇష్టం. అయితే ముందుగా ఒక గ్లాసు నీళ్లు తాగే అలవాటు చేసుకోండి. రాత్రంతా నిద్రపోయిన తర్వాత శరీరానికి ద్రవాలు అందించడం మంచిది. ఆ తర్వాత మీకు ఇష్టమైన టీ లేదా కాఫీని ఆస్వాదించవచ్చు.

### 4. శరీరానికి నచ్చిన వ్యాయామం చేయండి

ఉదయం వ్యాయామం అంటే జిమ్‌కు వెళ్లడం లేదా కఠినమైన కసరత్తులు చేయడం మాత్రమే కాదు. కొద్దిసేపు స్ట్రెచింగ్ చేయడం, ఇష్టమైన పాటకు డ్యాన్స్ చేయడం, నడవడం వంటి పనులు కూడా శరీరాన్ని చురుగ్గా ఉంచుతాయి. మీకు అనువైన కదలికను ఎంచుకుని క్రమం తప్పకుండా చేయడం ముఖ్యం.

### 5. కడుపు నిండేలా అల్పాహారం తీసుకోండి

ఉదయం సమయం లేదని అల్పాహారాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. ప్రొటీన్లు, పీచు పదార్థాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. ఓట్స్, గుడ్లతో బ్రెడ్, పండ్లతో పెరుగు లేదా పీనట్ బటర్‌తో బ్రెడ్ వంటి సులభమైన ఆహార పదార్థాలను ఎంచుకోవచ్చు.

### 6. రోజులో చేయాల్సిన ముఖ్యమైన పనిని నిర్ణయించుకోండి

చేయాల్సిన పనుల జాబితాను చూడగానే కొన్నిసార్లు ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ఉదయాన్నే ఆ రోజు పూర్తి చేయాల్సిన అత్యంత ముఖ్యమైన పనిని గుర్తించండి. ఒక స్పష్టమైన లక్ష్యం ఉండటం వల్ల సమయాన్ని మెరుగ్గా ఉపయోగించుకోవచ్చు. మిగతా పనులను దశలవారీగా పూర్తి చేయడానికి వీలవుతుంది.

### 7. ప్రశాంతంగా గడిపేందుకు ఐదు నిమిషాలు కేటాయించండి

ప్రశాంతత కోసం గంటల తరబడి ధ్యానం చేయాల్సిన అవసరం లేదు. ఉదయం టీ తాగుతూ ఫోన్ చూడకుండా ఉండటం, మొక్కలకు నీళ్లు పోయడం, ఇష్టమైన పాట వినడం లేదా కిటికీ దగ్గర కాసేపు కూర్చోవడం కూడా మంచి అలవాటే. ఈ చిన్న విరామం రోజును హడావుడిగా కాకుండా ప్రశాంతంగా ప్రారంభించేందుకు సహాయపడుతుంది.మొత్తానికి, రోజును బాగా ప్రారంభించడానికి అందరూ ఒకే సమయానికి నిద్రలేవాల్సిన అవసరం లేదు. తగినంత నిద్రపోవడం, శరీరానికి సరిపోయే అలవాట్లను ఎంచుకోవడం, వాటిని క్రమం తప్పకుండా పాటించడం ముఖ్యం. ఇతరుల రొటీన్‌ను అనుకరించడం కంటే మీ జీవనశైలికి సరిపోయే పద్ధతిని అనుసరించడమే మేలు.

## సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

**| కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు.

# తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి

విలువైన అభివృద్ధి పనులను సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుపతిని ఒక ఆదర్శ ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

### అలిపిరి వద్ద సమీకృత యాత్రికుల టౌన్‌షిప్

ఈ అభివృద్ధి పనుల్లో అత్యంత కీలకమైనది అలిపిరి వద్ద ఎస్వీ జూపార్క్ రహదారిలో నిర్మించతలపెట్టిన సమీకృత యాత్రికుల టౌన్‌షిప్. దీని నిర్మాణానికి సుమారు రూ.2,750 కోట్లు వెచ్చించనున్నారు. తిరుమల కొండపై వసతుల ఒత్తిడి తగ్గించి, తిరుపతిలోనే భక్తులకు అన్ని సౌకర్యాలు ఒకేచోట కల్పించడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఇందులో భాగంగా రూ.1,332 కోట్లతో పది అంతస్తుల చొప్పున నాలుగు బ్లాకుల్లో 2,700 గదులను నిర్మించనున్నారు. దీని ద్వారా రోజుకు దాదాపు 16 వేల మందికి వసతి అందుబాటులోకి వస్తుంది. రూ.160 కోట్లతో నిర్మించే అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భోజనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ సమస్య పరిష్కారానికి రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపేలా బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయాన్ని, రూ.90 కోట్లతో సమీకృత రవాణా టెర్మినల్‌ను నిర్మించనున్నారు.

### మౌలిక సదుపాయాల విస్తరణ

తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.242 కోట్ల వ్యయంతో 20 కిలోమీటర్ల పొడవున తొమ్మిది మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. ఈ రహదారులు జాతీయ రహదారుల మధ్య అనుసంధానాన్ని మెరుగు పరచడంతో పాటు, తిరుచానూరు అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటాయి.
శ్రీవారి సేవలో నిరంతరం పనిచేసే టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా 418 ఎకరాల్లో 5,192 మంది ఉద్యోగులకు ఇళ్ల స్థలాల లేఔట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ లేఔట్లలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.230 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఉద్యోగుల కుటుంబాలు సంతోషంగా ఉంటే, వారు మరింత అంకితభావంతో భక్తులకు సేవలందిస్తారని సీఎం అన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

మంగళవారం , అక్టోబర్,13, 2026

www.trinetnews.com

## మత్తుకు దూరంగా.. ఆరోగ్యానికి చేరువగా యువత

## వారణాసిలో 5.5 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీకి నాయకత్వం వహించిన కేంద్ర మంత్రి మాండవీయ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):**

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, రోజువారీ జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు. వారణాసిలో నిర్వహించిన 94వ 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమానికి ఆయన నాయకత్వం వహించారు. 'వికసిత భారత్ కోసం మత్తురహిత యువత' ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా సైక్లిస్టులు, వెయ్యి మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. 2026 ఐచి--నగోయా ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన ప్రాచీ చౌధరి, పారుల్ చౌధరి, జయ్ కుమార్, రాజ్ కుమార్ పాల్ కార్యక్రమంలో పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. ఉదయం 6 గంటలకు నమో ఘాట్ వద్ద ధ్యానంతో కార్యక్రమం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని కన్హా శాంతివనంలో ఉన్న హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ యువజన వ్యవహారాల డైరెక్టర్ డాక్టర్ నివేదిత శ్రేయాన్స్ ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనానికి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత అవసరమని వివరించారు. అనంతరం



కథక్ నృత్య ప్రదర్శన, ఉత్సాహభరితమైన జుంబా సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా మాండవీయ మాట్లాడుతూ యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టి, మత్తురహిత తరాన్ని నిర్మించాలనే సంకల్పంతో మంత్రి, పాల్గొన్నవారు 'నశా ముక్త్ భారత్' ప్రతిజ్ఞ చేశారు.
అనంతరం నమో ఘాట్ నుంచి సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం వరకు నిర్వహించిన 5.5 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీకి మాండవీయ నాయకత్వం వహించారు. వారణాసి వీధుల్లో సాగిన ఈ ర్యాలీ ద్వారా మత్తురహిత యువత, ఆరోగ్యకరమైన భారత్ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

## కార్మికుల సమస్యల పరిష్కారమే టీబీజీకేఎస్ లక్ష్యం

## ఓసీపీ-3 పిట్ కమిటీ పరిచయ కార్యక్రమంలో ఐలి శ్రీనివాస్





**గోదావరిఖని, ట్రైనెట్ న్యూస్:**

కార్మికుల సమస్యల పరిష్కారమే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రధాన లక్ష్యమని ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అన్నారు. ఓసీపీ-3లో నూతనంగా ఎన్నికైన పిట్ కమిటీ సభ్యులు, పిట్ కార్యదర్శులు, సంఘం నాయకులను ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్‌కు పరిచయం చేశారు. కమిటీ సభ్యుల పేర్లు, పదవులను వివరించారు. ఈ సందర్భంగా ఐలి శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారానికి టీబీజీకేఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, సింగరేణి సంస్థ అభివృద్ధి, మనుగడకు తన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. కార్మికులకు ఏ సమస్య ఎదురైనా వారి పక్షాన నిలబడి పోరాడుతామని స్పష్టం చేశారు. గతంలో తమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కార్మికులకు అనేక హక్కులు సాధించడంతోపాటు, బొగ్గు ఉత్పత్తి, లాభాల్లో సింగరేణి అగ్రస్థానంలో నిలిచేందుకు కృషి చేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్మికుల గొంతుకగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని తెలిపారు. ప్రాజెక్ట్ స్థాయిలో నెలకొన్న కార్మికుల వాస్తవ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు యాజమాన్యానికి సహకరిస్తూనే, కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో సంఘం నాయకత్వానికి యాజమాన్యం సహకరించాలని కోరారు.
కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు ఐ. సత్యం, కూర తిరుపతి, బొడ్డు రమేష్, మార్క్ నరేష్, బేతి రవితేజ, బ్రాంచ్ సెక్రటరీ ముసుకుల అనిల్ రెడ్డి, హరిప్రసాద్, ఓసీపీ-3 ప్రాజెక్ట్ సెక్రటరీ మామిడి తిరుపతి, పిట్ కార్యదర్శులు వెంకటేష్, దాసరి శ్రీనివాస్, బండి చంద్రశేఖర్, కరుణాకర్, రామ్ చరణ్ పాల్గొన్నారు. వీరితోపాటు నూతన కమిటీ సభ్యులు పల్లె రాజేశం, మహిపతి, వేణుగోపాల్, రామచందర్, వంశీ, సతీష్, శ్రీనివాస్ కుమార్, వేణుగోపాల్, మునేందర్, లక్ష్మీనారాయణ, సాగర్, రమేష్, ముక్కెర మహేందర్, కమలాకర్, కుమార్, వెంకటేష్, రాజశేఖర్, అశోక్, పోశం రమేష్, సంజీవరెడ్డి, మూర్తి, పారేపల్లి నరేందర్, రవి, రాజేశం, రవికుమార్, సతీష్, దేవేందర్ రెడ్డి, రమేష్, రంజిత్ రెడ్డి, లక్ష్మణమూర్తి, శంకర్, నాగార్జున, కిరణ్, సురేష్, సత్యనారాయణ, పూర్ణచందర్, కనకరాజు, సాహిత్, జీవన్, లింగారెడ్డి, గుజ్జుల రాజేందర్, అంబి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ--హిరోషిమా మధ్య బలమైన భాగస్వామ్యంతో

## పెట్టుబడులు, ఉపాధి అవకాశాల విస్తరణకు కృషి చేయాలి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

తెలంగాణ రాష్ట్రానికి, జపాన్‌లోని హిరోషిమా ప్రభుత్వానికి మధ్యపరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన రంగాల్లో పరస్పర భాగస్వామ్యానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హిరోషిమా ప్రభుత్వ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలు, పెట్టుబడులకు అనుకూలమైన రంగాల గురించి వివరించారు. తెలంగాణ అభివృద్ధి సామర్థ్యాలు, ప్రాధాన్య రంగాలుతెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి వివరించారు. ముఖ్యంగా కింది రంగాల్లో ఉన్న అవకాశాలను ప్రతినిధి బృందం దృష్టికి తీసుకువచ్చారు.

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం**

తెలంగాణ విజన్ 2047లో భాగంగా, 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యాన్ని ప్రధాన కార్యదర్శి వివరించారు. ఈ లక్ష్య సాధనలో అంతర్జాతీయ పెట్టుబడులు, ఆధునిక సాంకేతికత, పారిశ్రామిక విస్తరణ, నైపుణ్యాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే జపాన్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమలు, డేటా సెంటర్లు, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన వంటి రంగాల్లో పరస్పర అవకాశాలను



అన్వేషించాలని సూచించారు.

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం**

డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ కార్యక్రమంలో హిరోషిమా ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొనాలని ప్రధాన కార్యదర్శి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేయడంతో పాటు, జపాన్ సంస్థలతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ, హిరోషిమా మధ్య సన్నిహిత సంబంధాలు రెండు ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి, సాంకేతిక సహకారానికి, యువతకు నూతన ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడతాయని ప్రధాన కార్యదర్శి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, టీజీఐఐసీ డైరెక్టర్ ఎండీ శశాంక, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయండి

## టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి పిలుపు

**గోదావరిఖని, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న బుధవారం గోదావరిఖనిలో నిర్వహించనున్న 'సింగరేణి కార్మిక గర్జన' బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వీకేపీ మైన్‌లో ఆర్జీ--2 ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా 50 మంది కార్మికులు టీబీజీకేఎస్‌లో చేరారు. నూతనంగా చేరిన వారికి సంఘం నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కార్మిక గర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.
రాజిరెడ్డి మాట్లాడుతూ, టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో కార్మికుల హక్కుల సాధనకు నిరంతరం పోరాడి అనేక విజయాలు సాధించిందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత కోసం సంఘం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. తమ సంఘం కృషితో కారుణ్య నియామకాల ద్వారా 14 వేల మందికి, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్



ద్వారా 3,800 మందికి ఉద్యోగాలు లభించాయని చెప్పారు. జాతీయ కార్మిక సంఘాల హయాంలో పెండింగ్‌లో ఉన్న మరో 3,250 మందికి ఒకే దఫాలో ఉద్యోగాలు ఇప్పించిన చరిత్ర టీబీజీకేఎస్‌కు ఉందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు--ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికలకు ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చి, ఎన్నికల అనంతరం వాటిని నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. హామీల అమలులో జాప్యాన్ని కార్మికులు ప్రశ్నించాలని, హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.
కార్మికుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడమే కార్మిక గర్జన సభ ప్రధాన లక్ష్యమని వివరించారు. అక్టోబర్ 14న జరిగే సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని



విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు ఐ. సత్యం, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, బేతి చంద్రయ్య, పిట్ కార్యదర్శి వెంకటేష్‌తోపాటు వెంకటేశం, మనోజ్, సాగర్, నరేష్, సతీష్, సుమంత్, రాజు, సాయిరాం, రవీందర్, సురేందర్, అజయ్, రావుల కిరణ్, వంశీకృష్ణ, కుమారస్వామి, వినోద్, మురళి, నరేందర్, మణికంఠ, పాటి వివేక్, సాయితేజ, అమిత్, శ్రీనివాస్, మధుకర్, సాయి, మల్లేష్, రోహిత్, రిషిత్, వంశీ, అనిల్, తిరుపతి, రఘు, తేజ, పృథ్వి, మహేష్, రవికుమార్, రవి నాయక్, బానేష్, శివ, పవన్, వేణు, విజయ్ కుమార్, బండి శ్రీనివాస్, పప్పులేటి లక్ష్మణ్, గుండేటి రాకేష్, మూడెం రాజు, తిప్పరవేణి రఘు, చొప్పదండి నరేష్, అల్లూరి అఖిల్, ఎస్. విజయ్ కుమార్, ఎండీ రహాన్ తదితర నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయండి

**గోదావరిఖని, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

ఈ నెల 14న బుధవారం గోదావరిఖనిలో నిర్వహించనున్న 'సింగరేణి కార్మిక గర్జన' బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సభకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.
సభను పురస్కరించుకొని సోమవారం ఓసీపీ--3 ఎస్అండ్‌డీ సెక్షన్‌లో కార్మికులను కలిసిన నాయకులు సభ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి కార్మికుడు హాజరై సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ సభను సింగరేణి భవిష్యత్తు, కార్మికుల ప్రయోజనాలపై చర్చించే వేదికగా చూడాలని నాయకులు పేర్కొన్నారు.



ఉద్యోగ భద్రత, కార్మికుల హక్కులు, పెండింగ్ సమస్యల పరిష్కారం, సంస్థ భవిష్యత్తు ప్రతి సింగరేణి కుటుంబానికి సంబంధించిన అంశాలని తెలిపారు. పార్టీలు, యూనియన్లకు అతీతంగా కార్మిక ప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తూ సభలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.
సింగరేణి సంస్థ బలంగా ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, కార్మికులు ఐక్యంగా నిలిస్తేనే హక్కుల సాధనకు మరింత బలం చేకూరుతుందని నాయకులు అన్నారు.
కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు చంద్రయ్య, బొడ్డు రమేష్, నరేష్, ప్రాజెక్టు కార్యదర్శి మామిడి తిరుపతి, బ్రాంచి కార్యదర్శులు అనిల్ రెడ్డి, హరిప్రసాద్, మార్క్ నరేష్, పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గెల్లు సదయ్యతోపాటు ప్రభాకర్ రెడ్డి, యోగేష్, నన్నువల రాకేష్, అశోక్, మామిడి వెంకటేష్, కర్నే రవి, ప్రకాష్, ప్రేమ్, సాయిచంద్, మల్లేష్, సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్--విజయవాడ NH-65 విస్తరణ పనులను వేగవంతం చేయాలి

## ఎన్హెచ్ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను కోరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

హైదరాబాద్--విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి-65 (ఎన్హెచ్-65) విస్తరణ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా ప్రారంభించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చైర్మన్ సంతోష్ కుమార్ **యాదవ్‌ను కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో ఎన్హెచ్ఏఐ**
చైర్మన్‌తో పాటు సభ్యులు (ప్రాజెక్టులు) విష్ణేష్ శర్మతో మంత్రి సమావేశమై ఈ కీలక ప్రాజెక్టుపై చర్చించారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అత్యంత కీలకమైన ఈ జాతీయ రహదారిపై రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి విస్తరణకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని చీనూ× అధికారులను కోరారు.
నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లు౦2సర్వీస్ రోడ్లు విస్తరణప్రతిపాదిత ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నాలుగు లేన్ల రహదారిని ఆరు లేన్లుగా విస్తరించడంతో పాటు, ఇరువైపులా సర్వీస్ రోడ్లు, నియంత్రిత ప్రవేశ సౌకర్యాలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ విస్తరణ పూర్తయితేవాహనాలరాకపోకలుసులభతరమవడం



తో పాటు ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణ సమయం ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమాదాల నివారణకు, రహదారి భద్రతను మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని వివరించారు.

**2027 జనవరి నాటికి పనులు ప్రారంభిస్తాం: ఎన్హెచ్ఏఐ చైర్మన్**

మంత్రి విజ్ఞప్తిపై స్పందించిన ఎన్హెచ్ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్, ఈ ప్రాజెక్టుకు సంబంధించి టెండర్ల దాఖలుకు 2026 నవంబర్ 11 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. 2027 జనవరి నాటికి పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజల ప్రాణాల భద్రతే ప్రాధాన్యం**

హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి వేలాది మంది ప్రయాణికులు, వాహనదారులకు నిత్యం కీలక రవాణా మార్గంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రమాదాలను తగ్గించి, ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా విస్తరణ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని స్పష్టం చేశారు.
రహదారుల అభివృద్ధి అంటే కేవలం ప్రయాణ సౌకర్యాలను పెంచడమే కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడటం, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమివ్వడం, తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానాన్ని బలోపేతం చేయడం కూడా అని మంత్రి పేర్కొన్నారు. ఎన్హెచ్-65 విస్తరణ పనులు సకాలంలో పూర్తయ్యేలా కేంద్ర సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## త్రిస్సూర్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ నాణ్యతపై ట్రాయ్ పరీక్షలు

## వాయిస్, డేటా సేవల పనితీరుపై స్వతంత్ర డ్రైవ్ టెస్ట్ వివరాల విడుదల

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

కేరళ టెలికాం సేవా ప్రాంతం (ఎల్ఎస్ఏ) పరిధిలోని త్రిస్సూర్ జిల్లాలో నిర్వహించిన స్వతంత్ర డ్రైవ్ టెస్ట్ (ఐడీటీ) ఫలితాలను భారత టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ (ట్రాయ్) విడుదల చేసింది. వినియోగదారులకు మొబైల్ సేవల నాణ్యతపై సమాచారం అందించేందుకు జూలై 2026లో ఈ పరీక్షలు నిర్వహించింది.
టెలికాం సేవల సంస్థలు అందిస్తున్న వాయిస్, డేటా సేవల వాస్తవ నాణ్యతను అంచనా వేయడం, ధ్రువీకరించడం ఈ పరీక్షల ప్రధాన ఉద్దేశం. నెట్‌వర్క్ కవరేజీ, కాల్ డ్రాప్ రేటు, కాల్ కనెక్ట్ అయ్యే విజయశాతం, డేటా డౌన్‌లోడ్, అప్‌లోడ్ వేగాలు తదితర కీలక సేవా నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ వివరాలను ప్రచురించడం ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించడంతోపాటు, సేవల నాణ్యతను మెరుగుపరిచేలా టెలికాం సంస్థలను ప్రోత్సహించాలని ట్రాయ్ లక్ష్యంగా పెట్టుకుంది.
నగరాలు, అధిక రద్దీ ప్రాంతాలు, ప్రజా రవాణా కేంద్రాలు తదితర భిన్న పరిస్థితుల్లో అన్ని టెలికాం సంస్థల నెట్‌వర్క్ పనితీరును పరీక్షించారు. ఆయా సంస్థల సిమ్ కార్డులతో 2జీ, 3జీ, 4జీ, 5జీ నెట్‌వర్క్‌లపై ప్రత్యక్ష కాల్స్, డేటా వినియోగ పరీక్షలు చేపట్టారు. అధునాతన పరీక్షా మొబైల్ పరికరాలు, సాఫ్ట్‌వేర్ వ్యవస్థల ద్వారా సేవల పనితీరును అప్పటికప్పుడే పర్యవేక్షించి విశ్లేషించారు. ట్రాయ్ నియమించిన ఏజెన్సీ జూలై 21 నుంచి 24 వరకు త్రిస్సూర్ జిల్లాలో పరీక్షలు నిర్వహించింది. నగర పరిధిలో 297.9 కిలోమీటర్లు, హైవేలపై 180.4 కిలోమీటర్ల మేర డ్రైవ్ టెస్టులు చేపట్టింది. పది హాట్‌స్పాట్ ప్రాంతాల్లో పరీక్షలతోపాటు, 5.9 కిలోమీటర్ల మేర నడక పరీక్షలు నిర్వహించింది. బెంగళూరులోని ట్రాయ్ ప్రాంతీయ కార్యాలయం పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సాగింది.
నివేదికల్లోని పరిశీలనలు పరీక్షలు నిర్వహించిన రోజు, సమయానికి సంబంధిత ప్రాంతాలు, మార్గాల్లో నమోదైన టెలికాం సంస్థల పనితీరును ప్రతిబింబిస్తాయని ట్రాయ్ స్పష్టం చేసింది.

## ఎల్‌నినో ప్రభావాలపై రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ప్రధాన కార్యదర్శి సంజయ్

### జాజుసచివాలయం నుంచి రైతు వేదికల ద్వారా రైతులతో నేరుగా అనుసంధానం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం లోటు, వ్యవసాయ రంగంపై సంభావ్య ప్రభావాలను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత మంత్రి పాల్గొంటున్నారు. రైతు వేదికల ద్వారా రైతులతో నేరుగా అనుసంధానమై, క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు, ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చిస్తున్నారు.

వర్షపాతం పరిస్థితులు, పంటల సాగు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, రైతులకు అవసరమైన వ్యవసాయ సూచనలు, ముందస్తు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సమీక్షిస్తున్నారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు తగిన మార్గదర్శకాలు అందిస్తూ, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ప్రధాన కార్యదర్శి సూచించారు

## ప్రధానమంత్రిధన్‌ధాన్యకృషియోజనఅమలులో విశిష్ట సేవలకు నారాయణపేట జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

నారాయణపేట జిల్లాలో ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలులో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక సోమవారం న్యూఢిల్లీలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలులో జిల్లా యంత్రాంగం చేసిన కృషికి ఈ గుర్తింపు లభించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ..

ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడం, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాల్లో అధికారులు అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

ఈ అవార్డు సాధనలో భాగస్వాములైన జిల్లా అధికారులందరికీ, వారి బృందాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారం, కృషి, బాధ్యతాయుతమైన పనితీరు ఈ విజయానికి పునాది అని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే బృంద స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లను సాధించాలని ఆకాంక్షించారు.

నారాయణపేట జిల్లాకు లభించిన ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగానికి మరింత బాధ్యతను పెంచిందని, రానున్న రోజుల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ అవార్డు ప్రేరణగా నిలుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పారదర్శక పాలనకు ప్రభుత్వ కృషి

### తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 12:**

రాష్ట్రంలో పారదర్శక పాలన అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తోందని తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

దేశంలో సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ – 2005) అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకుని సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు వై. కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

గత అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సమాచార కమిషన్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ మహిళా కమిషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమిషన్లతో పాటు తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్ అథారిటీ వంటి కీలక రాజ్యాంగ, చట్టబద్ధ సంస్థలకు పాలకమండళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు అవినీతి అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటూ బాధితులకు తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడం గర్వకారణమని తెలిపారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో అక్టోబర్ 12 చారిత్రాత్మక దినమని, సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. “సమాచారం అనేది ప్రజల హక్కు, అది అధికారుల దయ కాదు” అని ఈ చట్టం నిరూపించిందన్నారు. కేవలం ఓటు వేయడమే కాకుండా, ప్రభుత్వం చేసే ప్రతి పనిని, ఖర్చు పెట్టే ప్రతి రూపాయిని ప్రశ్నించే అధికారాన్ని ఆర్టీఐ కల్పించిందన్నారు. సామాన్యుడు సైతం ప్రభుత్వ రికార్డులను పరిశీలించి అవినీతిని వెలికితీసే అవకాశం దక్కిందని పేర్కొన్నారు. చట్టం అమల్లోకి వచ్చి ఇన్ని సంవత్సరాలైనా సమాజంలో దీనిపై ఇంకా పూర్తిస్థాయి అవగాహన రావాల్సి ఉందని, ఆర్టీఐ కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. సమాచార హక్కును స్వార్థ ప్రయోజనాలకు కాకుండా సమాజ శ్రేయస్సు, వ్యవస్థల బలోపేతం కోసం బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ద్వారానే పారదర్శక పాలన అందుతుందని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కొనసాగాలన్నా, అవినీతి నిర్మూలన జరిగి మహాత్మా గాంధీ కలలుగన్న సమాజం ఏర్పడాలన్నా ఆర్టీఐ సమర్థవంతమైన అమలు ద్వారానే సాధ్యమవుతుందన్నారు. సమాచార వికాస సమితిని అన్ని జిల్లాలకు విస్తరింపజేసి ప్రజలకు చట్టంపై అవగాహన కలిగించాలని, అప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి ప్రతినిధులు కోడుమూరి దయాకర్ రావు, హేమలత, గంధ మల్ల జయంత్, విజయసింహారెడ్డి, పలువురు ఆర్టీఐ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాలకు చెందిన పలువురికి సమాచార హక్కు వికాస సమితి బాధ్యతలను అప్పగిస్తూ నియామక పత్రాలను అందజేశారు.

## మణికుమార్ క్రికెట్ క్లబ్‌కు ఘన విజయం

### హర్షవర్ధన్ అజేయంగా 82 పరుగులు.. శేఖర్ బాబు, ప్రతీక్‌కు మూడేసి వికెట్లు



K. Shekar Babu 3/28



D. Harsha Vardhan 82* (41b, 15x4, 2x6)



Prateik Rajaneni 3/27

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ‘సి’ డివిజన్ వన్డే లీగ్‌లో మణికుమార్ క్రికెట్ క్లబ్ ఆరు వికెట్ల తేడాతో షాలిమార్ క్రికెట్ క్లబ్‌పై ఘన విజయం సాధించింది. అంబర్‌పేటలోని హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ క్రికెట్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో చతుర్వేదుల రవితేజ్ సారథ్యంలోని మణికుమార్ జట్టు బౌలింగ్, బ్యాటింగ్‌లో సత్తా చాటింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న మణికుమార్ జట్టు ప్రత్యర్థిని 38.3 ఓవర్లలో 120 పరుగులకే ఆలౌట్ చేసింది. కనుకుంట్ల శేఖర్ బాబు 10 ఓవర్లలో 28 పరుగులిచ్చి మూడు వికెట్లు, ప్రతీక్ రాజనేని ఏడు ఓవర్లలో 27 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టారు. రామేశ్వరం హర్షిత్ 10 ఓవర్లలో 21 పరుగులిచ్చి రెండు వికెట్లు, వేదస్ వురాడి 7.3 ఓవర్లలో 21 పరుగులిచ్చి రెండు వికెట్లు సాధించారు.అనంతరం 121 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మణికుమార్ జట్టు కేవలం 12.5 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. డి. హర్షవర్ధన్ 41 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్సర్లతో అజేయంగా 82 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

సమష్టిగా రాణించిన ఆటగాళ్లను మణికుమార్ క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు లక్ష్మీ ప్రియదర్శిని ప్రాతూరి, కార్యదర్శి కృష్ణ చతుర్వేదుల అభినందించారు. ఉత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు కిరీటి చతుర్వేదుల జ్ఞాపికలు, పతకాలు అందజేశారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**- ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు...**

**- ప్రారంభ పూజ కార్యక్రమంలో కౌటికె విఠల్, కౌటికె కావ్య దంపతులు ప్రత్యేక పూజలు...**





**హైదరాబాద్, అక్టోబర్ 12 (ట్రైనెట్ న్యూస్):**

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, తి రుమల గ్రూపు ఆధ్వర్యంలో ‘దేవీ శరన్నవరాత్రి’ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రారంభ పూజా కార్యక్రమాన్ని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ సలహాదా రులు కౌటికె విఠల్, కౌటికె కావ్య దంపతు లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించా రు.తిరుమల గ్రూపు సభ్యులు తమ కు టుంబాలతో కలిసి ఈ కార్యక్రమానికి హా జరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవై శ్యుల ఏకైక ఎమ్మె ల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తి రుమల గ్రూపు నాయకులతో పాటు ప్ర పంచ ఆర్యవైశ్య మహాసభకు చెందిన ప లువురు సభ్యులు కూడా పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తెలంగాణ రా ష్ట్ర సా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షు లు చకిలం రమణయ్య, సీనియర్ సిటి జన్ ఫోరం తెలం గాణ రాష్ట్ర మాజీ కా ర్యదర్శి సిం గిరికొండ నరసింహ, సీనియ ర్ సిటిజన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మా జీ కోశాధ్యక్షుడు, ప్రాజెక్టు చైర్మన్ శ్రీకా కుళపు చలపతిరావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ న్యాయ సలహాదా రు, AVOPA హైదరాబాద్ అధ్యక్షుడు, తిరుమల గ్రూపు సభ్య డు అడ్వకేట్ మధుపల్లి రవిగు ప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అలాగే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నాయకు డు, తిరుమల గ్రూపు సభ్యుడు కొండూ రు శ్రీనివాస్, ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ +ఎవీజ మాజీ అధ్యక్షుడు, తిరుమ ల గ్రూపు సభ్యుడు షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్ సుఖ్ నగర్ మాజీ చైర్మన్ వూర నరసింహ, ప్రపంచ ఆర్యవై శ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర మా జీ కార్యదర్శి, తిరుమల గ్రూపు సభ్యుడు కర్నాటి వెంకటేశ్వర్లు (విశిష్ట), తిరుమల గ్రూపు సభ్య డు కైలాస శ్రీనివాస్, ఐవిఎ ఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వాసవి మా త మందిర ఉపాధ్యక్షులు తిరుమల గ్రూ పు సభ్యుడు శం భు పండయ్య తదిత రులు పాల్గొన్నారు. షిరిడీ తులసి భవ న్‌కు చెందిన పలువురు ట్రస్టీలు కూడా పూజా కార్యక్ర మంలో పాల్గొని ఉత్స వాల ప్రారంభాన్ని విజయవంతం చేశా రు. చివరగా శ్రేయ క్యాటరర్స్ అందించిన ప్రసాదాన్ని భక్తుల కు పంపిణీ చేయడం తో కార్యక్రమం ముగిసింది.

## ఆసియా క్రీడల్లో 27 పతకాలు సాధించిన సైనిక క్రీడాకారులకు సన్మానం

### క్రమశిక్షణ, సమష్టి కృషే విజయానికి పునాది: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

జపాన్‌లో ఇటీవల ముగిసిన 2026 ఆసియా క్రీడల్లో రికార్డు స్థాయిలో 27 పతకాలు సాధించిన త్రివిధ దళాల క్రీడాకారులను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం సన్మానించారు. ఆరు స్వర్ణాలు, 11 రజతాలు, 10 కాంస్యాలతో సర్వీసెస్ క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేశారు. న్యూఢిల్లీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా హాజరయ్యారు.

త్రివిధ దళాలకు చెందిన 92 మంది క్రీడాకారులు 19 క్రీడాంశాల్లో పాల్గొని, భారత్ నాలుగో స్థానంలో నిలవడంలో కీలక పాత్ర పోషించారు. భారత బృందం మొత్తం 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో కలిపి 85 పతకాలు సాధించింది.

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, కఠోర శ్రమ, జట్టు స్ఫూర్తి, క్రీడా నైపుణ్యమే క్రీడాకారుల విజయాలకు కారణమని పేర్కొన్నారు. పతకం సాధించడం వెనుక తెల్లవారుజామున సాధన, వ్యాయామం, గాయాలు, వాటి నుంచి కోలుకోవడం, నిరంతర శ్రమ ఉంటాయన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ, సైనిక విధులతోపాటు క్రీడా సన్నద్ధతను సమన్వయం చేసుకోవడం ఎంతో అంకితభావంతో కూడుకున్నదని ప్రశంసించారు.పతకాలు సాధించలేకపోయిన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రయత్నాన్ని విరమించుకోవడమే అసలైన ఓటమి అని స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ దేశానికి, రక్షణ దళాలకు గౌరవం తీసుకురావడంలో తమ వంతు పాత్ర పోషించారని తెలిపారు. వారి విజయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రతిభను తీర్చిదిద్దుతున్న మిషన్ ఒలింపిక్ వింగ్‌ప్రతిభావంతులను గుర్తించడం, వారి సామర్థ్యాలను పెంపొందించడం, శాస్త్రీయ శిక్షణ, ప్రపంచస్థాయి క్రీడా సదుపాయాలను అందించడం, అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడంలో మిషన్ ఒలింపిక్ వింగ్ కీలక పాత్ర పోషిస్తోందని రక్షణ మంత్రి అన్నారు. కోచ్‌లు, సహాయక సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు, పోషకాహార నిపుణులు, క్రీడాకారుల కుటుంబాల సహకారాన్ని ప్రశంసించారు. ఒక చాంపియన్ ఎదుగుదల వెనుక ఎందరో కృషి ఉంటుందని పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం క్రీడా మౌలిక వసతులు, ఆధునిక శిక్షణ సదుపాయాలు, క్రీడాకారులకు మెరుగైన అవకాశాల కల్పనకు కట్టుబడి ఉందన్నారు. కేవలం క్రీడల్లో పాల్గొనే వారి సంఖ్యను పెంచడమే కాకుండా, ప్రపంచ క్రీడారంగంలో భారత్‌ను అగ్రశక్తిగా నిలబెట్టడమే లక్ష్యమని వివరించారు.

రక్షణ దళాలు శారీరక సామర్థ్యంతోపాటు క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలు, క్లిష్ట పరిస్థితుల్లోనూ లక్ష్యసాధనకు కట్టుబడే క్రీడాకారులను అందిస్తున్నాయని చెప్పారు. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ కోసం ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. శిక్షకులు, సహాయక సిబ్బంది అంకితభావంతో, వృత్తి నైపుణ్యంతో క్రీడాకారులకు మార్గనిర్దేశం చేయాలని కోరారు.

కార్యక్రమంలో సైన్యాధిపతి జనరల్ ధీరజ్ సేథ్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన సర్వీసెస్ క్రీడాకారులు

భారత్ సాధించిన మొత్తం పతకాల్లో సర్వీసెస్ క్రీడాకారుల వాటా 32 శాతం కాగా, స్వర్ణ పతకాల్లో 28.57 శాతంగా నమోదైంది.

నాయబ్ సుబేదార్ నీరూ ధండా రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించారు. ఆసియా క్రీడల మహిళల వ్యక్తిగత ట్రాప్ విభాగంలో స్వర్ణం గెలిచిన తొలి భారత మహిళగా చరిత్ర సృష్టించారు.

నాయబ్ సుబేదార్ గుల్వీర్ సింగ్ రెండు రజతాలు, ఒక కాంస్యం సాధించారు. ఒకే ఆసియా క్రీడల సంచికలో మూడు వ్యక్తిగత పతకాలు గెలిచిన తొలి భారత పురుష ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడాకారుడిగా నిలిచారు.

హవిల్దార్ సావన్ బర్వాల్ పురుషుల మారథాన్‌లో 2 గంటల 11 నిమిషాల 37 సెకన్ల జాతీయ రికార్డు సమయంతో రజతం సాధించారు. దీంతో ఆసియా క్రీడల మారథాన్ పతకం కోసం భారత్‌కు ఉన్న 44 ఏళ్ల నిరీక్షణ ముగిసింది.

నాయబ్ సుబేదార్ సర్వేశ్ కుశారే పురుషుల హైజంప్‌లో పతకం సాధించి, ఈ విభాగంలో భారత్‌కు 56 ఏళ్ల తర్వాత చారిత్రక విజయాన్ని అందించారు.

# లలిత కళాతోరణంలో ఘనంగా ముద్దపప్పు బతుకమ్మ

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 12:**

తెలంగాణపర్యాటకశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న లలిత కళాతోరణంలో సోమవారం ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 10 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ వేడుకల్లో ఉద్యోగులు పాల్గొని పండుగ సందడినిచేశారు.తెలంగాణసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో ప్రతి రోజుకు ప్రత్యేకత ఉంది. ఇందులో భాగంగా నిర్వహించిన ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పాయి. పూలతో అందంగా అలంకరించినబతుకమ్మలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద కళారూపాల ప్రదర్శనలతో లలిత కళాతోరణం పండుగ శోభను సంతరించుకుంది.

సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం

తెలంగాణ ప్రజల జీవన విధానంలో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉంది. ప్రకృతితో మమేకమై, పూలను పూజిస్తూ మహిళలు సామూహికంగా నిర్వహించే ఈ పండుగ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడంతో పాటు సంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించే లక్ష్యంతో పర్యాటక శాఖ ఈ వేడుకలను నిర్వహించింది.

**సాంస్కృతిక పర్యాటకానికి ప్రోత్సాహం**

తెలంగాణ పండుగలు, జానపద కళలు, స్థానిక సంప్రదాయాలను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా రాష్ట్ర సాంస్కృతిక పర్యాటకానికి మరింత ప్రాచుర్యం కల్పించేందుకు పర్యాటక శాఖ కృషి చేస్తోంది.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష – రూ. 3 లక్షలు జరిమానా

## తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

**తిరుపతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12 :**

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి జి. అర్చన సోమవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం (RSASTF) కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 43/2017 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా గాజులమండ్యం సర్కిల్, రేణిగుంట మండలంలో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు, వేలూరు జిల్లా నగానదీ గ్రామానికి చెందిన ఎన్ఆర్ మణి,



తిరువన్నామలై జిల్లా పుదూరు గ్రామానికి చెందిన ముత్తు పొన్నుసామి కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 3లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న టాస్క్ ఫోర్స్ దర్యాప్తు అధికారులను, కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# మహిళా జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నాం

## నిర్బంధిత పాత్రికేయులను బేషరతుగా విడుదల చేయాలి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

దేశవ్యాప్తంగా మహిళలు, మహిళా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులు, అక్రమ నిర్బంధాలను నిరసిస్తూ మహిళా జర్నలిస్టులు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ఆందోళన చేపట్టారు. విమెన్ జర్నలిస్ట్స్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన నిరసనకు సీనియర్ జర్నలిస్టులు రామచంద్రమూర్తి, అల్లం నారాయణ, దేవులపల్లి అమర్, కె. శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.

ఎస్ఐఆర్ రద్దు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ జరుగుతున్న ఆందోళనలను కవర్ చేస్తున్న మహిళా జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గమని నిరసనకారులు పేర్కొన్నారు. పోలీసులు, సివిల్ దుస్తుల్లో వచ్చిన వ్యక్తులు జర్నలిస్టుల విధులకు



ఆటంకం కలిగించడం పత్రికా స్వేచ్ఛపై దాడేనని విమర్శించారు. నిరసన తెలిపేందుకు వచ్చిన మహిళలపై దాడులను కూడా ఖండించారు. నిర్బంధంలో ఉన్న పాత్రికేయులందరినీ తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని, వారిపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా జర్నలిస్టులు భయం, బెదిరింపులు లేకుండా విధులు నిర్వర్తించేలా రక్షణ కల్పించాలని కోరారు.

# భారత్--జపాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలి :

## తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**తెలంగాణ-హిరోషిమా మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా రంగాల్లో సహకారం మరింత పెరగాలి**

**శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 12 :**

ప్రజాస్వామ్యవ్యవస్థల బలోపేతానికి అంతర్జాతీయ శాసనసభల మధ్య పరస్పర సహకారం అవసరం అని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీని జపాన్ హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో జపాన్ దేశానికి చెందిన హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రిఫెక్చరల్ ప్రభుత్వ ప్రతినిధుల బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్, శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసనసభ సెక్రెటరీ ఆర్. తిరుపతి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు.. జపాన్ ప్రతినిధుల బృందానికి తెలంగాణ శాసనసభ తరఫున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు పరస్పర విశ్వాసం, గౌరవం, సహకారానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జపాన్ దేశం సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అభివృద్ధి, క్రమశిక్షణ, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కూడా సమాచార సాంకేతికత, ఫార్మా, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, జపాన్‌లోని హిరోషిమా ప్రాంతం మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా, సాంస్కృతికరంగాల్లోపరస్పరసహకారాన్నిమరింతవిస్తరించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హిరోషిమా నగరం ప్రపంచ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని, రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్ర విధ్వంసాన్నిఎదుర్కొన్నప్పటికీశాంతి,పునర్నిర్మాణం, అభివృద్ధికి ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. హిరోషిమా ప్రజలు చూపిన ఆత్మవిశ్వాసం, పట్టుదల, శాంతి సందేశం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రపంచంలో శాంతి, సామరస్యం, సుస్థిర అభివృద్ధి సాధించేందుకు దేశాల మధ్య పరస్పర సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభల పాత్ర ఎంతో కీలకమని, వివిధ దేశాల శాసనసభల మధ్య జరిగే ఇటువంటి సమావేశాలు శాసన ప్రక్రియలు, పరిపాలనా విధానాలు, ప్రజాస్వామ్య విలువలపైపరస్పరఅవగాహనపెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి జపాన్‌లోని మియోషి నగరంతో ఉన్న సోదర నగర సంబంధాలు ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక, సామాజిక అనుబంధానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జపాన్ పెట్టుబడులు మరింత పెరగాలని, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసేందుకు పరస్పర సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ అసెంబ్లీని సందర్శించిన జపాన్ ప్రతినిధుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ పర్యటన భారత్--జపాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గఆశాభావం వ్యక్తం చేశారు.

భారతదేశం, జపాన్ దేశాల మధ్య చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయని, రెండు దేశాలు ప్రజాస్వామ్య విలువలు, శాంతి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభను జపాన్ హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధులు సందర్శించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. తెలంగాణ, హిరోషిమా ప్రాంతాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలు, విద్య, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో పరస్పర సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, పరిశోధన, పారిశ్రామిక రంగాలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. జపాన్ దేశానికి చెందిన పారిశ్రామిక సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, దీని ద్వారా రెండు ప్రాంతాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. ముఖ్యంగా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగాల్లో జపాన్ సాంకేతిక పరిజ్ఞానం, తెలంగాణలోని మానవ వనరులను సమన్వయం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య దేశాల్లో శాసనసభలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబాలుగా నిలుస్తాయని, ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, జవాబుదారీతనం పెంపొందించడంలో శాసనసభల పాత్ర అత్యంత ముఖ్యమైనదని వివరించారు. తెలంగాణ శాసనసభ, హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ మధ్య శాసన విధానాలు, సభా నిర్వహణ, శాసనసభ కమిటీల పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై పరస్పర అనుభవాలను పంచుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రెండు ప్రాంతాల శాసనసభల మధ్య ప్రతినిధుల పర్యటనలు, అధ్యయన కార్యక్రమాలు, పరస్పర చర్చలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. జపాన్ దేశం నుంచి క్రమశిక్షణ, సమయపాలన, సాంకేతిక నైపుణ్యం, విపత్తుల నిర్వహణ వంటి అంశాల్లో నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. హిరోషిమా నగరం విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు సాగిన ప్రయాణం ప్రపంచానికి గొప్ప సందేశాన్ని అందిస్తోందని, శాంతి, సహనం, మానవత్వం ద్వారా సమాజాలు అభివృద్ధి సాధించగలవని నిరూపించిందని తెలిపారు. తెలంగాణ, జపాన్ మధ్య విద్యార్థులు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు పెరగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్–మియోషి నగరాల మధ్య కొనసాగుతున్న సోదర నగర భాగస్వామ్యం ఇరు ప్రాంతాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశం కేవలం అధికారిక పర్యటనగా మాత్రమే కాకుండా తెలంగాణ–జపాన్ ప్రాంతాల మధ్య భవిష్యత్తు సహకారానికి బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల తరఫున జపాన్ ప్రతినిధులకు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తూ, ఇరు ప్రాంతాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు

# ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్న టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల సాంస్కృతిక కార్యక్రమాలు

## ఖతార్, దుబాయ్, ఆస్ట్రేలియా నుంచి కళాబృందాలు






**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12 :**

తిరుమలలోజరుగుతున్ననవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వివిధ రాష్ట్రాలు, విదేశాలకు చెందిన కళాకారులు తమఅద్భుతప్రదర్శనలతోభక్తులనుఅలరిస్తున్నారని టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల అధికారులు తెలిపారు. నాలుగు మాడ వీధుల్లో వాహన సేవల సందర్భంగా ప్రత్యక్షంగా ప్రదర్శనలను వీక్షిస్తున్న భక్తులతోపాటు, ప్రపంచవ్యాప్తంగా భక్తులు టీవీ, డిజిటల్ మాధ్యమాల ద్వారా ఈ కార్యక్రమాలను వీక్షిస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం తిరుమలలోని రాంభగీచా-2 మీడియా సెంటర్‌లో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల అధికారులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

**హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు**

హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డా. మేడసాని మోహన్ మాట్లాడుతూ, వార్షిక బ్రహ్మోత్సవాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల కళాబృందాలతోపాటు సింగపూర్, జర్మనీకి చెందిన ప్రవాస భారతీయ కళాకారులు కూడా తమ ప్రతిభను చాటారని తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఖతార్, దుబాయ్, ఆస్ట్రేలియా నుంచి వచ్చే కళాకారులు కూడా తమ ప్రదర్శనలతో భక్తులను అలరించనున్నారని చెప్పారు.అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో 40 కళాబృందాలకు చెందిన 1,200 మంది కళాకారులు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 31 బృందాలకు చెందిన 781 మంది కళాకారులు తమ ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

**దాస సాహిత్య ప్రాజెక్టు**

టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డా. పి.ఆర్.ఆనందతీర్థాచార్యులుమాట్లాడుతూ,కళాకారులుతమప్రదర్శనలద్వారాశ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటుతూ, బ్రహ్మోత్సవాల్లో కళాసేవ అందిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 39 బృందాలకు చెందిన సుమారు 1,000 మంది కళాకారులు వాహన సేవల సమయంలో ప్రదర్శనలు ఇవ్వనున్నారని చెప్పారు.

**శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల**

శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమా ముద్దుబాల మాట్లాడుతూ, 1959లో ప్రారంభమైన ఈ కళాశాల భారతీయ సాంప్రదాయ కళల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందన్నారు. కూచిపూడి, భరతనాట్యం, శాస్త్రీయ గాత్ర సంగీతం, వాద్య సంగీతం, హరికథ తదితర కళారంగాల్లో ఎంతోమంది ప్రతిభావంతులను తీర్చిదిద్దిందని తెలిపారు. ప్రస్తుతం 13 కళారంగాల్లో 2,500 మందికి పైగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో కళాశాల విద్యార్థులకు చెందిన 59 బృందాల్లోని సుమారు 1,500 మంది తమ కళాప్రదర్శనలతో భక్తులను అలరించనున్నారని వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ పీఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి నీలిమ పాల్గొన్నారు.

# శీర్షిక: తెలుగు రాని ఏపీ ప్రజలు.. కర్ణాటకలో కలపాలని డిమాండ్



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. జిల్లాలోని రోళ్ల, ఆగళి, గుడిబండ, అమరాపురం మండలాల ప్రజలు తెలుగు సరిగ్గా మాట్లాడలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ప్రజల దైనందిన జీవితం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, వ్యాపార లావాదేవీలు, బంధుత్వాలు అన్నీ పూర్తిగా కన్నడ భాషతోనే ముడిపడి ఉన్నాయి. తరతరాలుగా సరిహద్దు ప్రాంతం కావడంతో వారిపై కన్నడ భాషా ప్రభావం అత్యధికంగా ఉంది. అయితే, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు, అధికారులతో మాట్లాడే సమయంలో మరియు పరిపాలనాపరమైన పనుల్లో భాషా సమస్య ప్రధాన అడ్డంకిగా మారుతోంది. తమ సమస్యలను అధికారులకు వివరించలేక, ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో తెలుసుకోలేక స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ భాషా సమస్యకు శాశ్వత పరిష్కారంగా తమ ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ నుంచి విడదీసి కర్ణాటక రాష్ట్రంలో కలపాలని కొంతమంది స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పెద్దవారితో పాటు నేటి యువత కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యపై ప్రభుత్వాలు ఏవిధంగా స్పందిస్తాయో వేచి చూడాలి.

# 17న జరిగే బతుకమ్మ వేడుకలకు కుటుంబ సమేతంగా పాల్గొనాలి :



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యం లో ఈ నెల 17వ తేదీన నిర్వహించబోయే బతుకమ్మ వేడుకలకు అందరూ కుటుంబ సమేతంగా తప్పక హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ ఆడపా చంద్రమౌళి అన్నారు. ఈ మేరకు తన కుమా ర్తె బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్.కవిత పృధ్విరాజ్ తో కలిసి బాగ్ అంబర్ పేట డివిజన్ రామకృష్ణనగర్ పా ర్క్ కు వచ్చే వాకర్స్ కు, జిహెచ్ ఎంసి పారిశుద్ధ కార్మికులకు బ తుకమ్మ పండుగ విశిష్టతను, సమాచారాన్ని తెలియజేస్తూ కరపత్రాలు అందజేశారు. తెలం గాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరా లను సంతోషంగా, వైభ వంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# జగిత్యాల లో జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శైలపుత్రి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
జగిత్యాల పట్టణం విద్యానగర్ జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ జయ దుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు
అమ్మవారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మృదులా రెడ్డి, డాక్టర్ జయంతి, డాక్టర్ రామేశ్వరి, డాక్టర్ వొద్నాల రజిత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జయ దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం, తిరుపురం రాంచందర్, ద్యావనపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్ఓసీ కోసం వెళితే పోలీసుల ఫోన్ కాల్స్‌తో బెదిరింపులా? వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వేధింపులు.. కూటమి ప్రభుత్వంపై వైయస్సార్సీపీ విమర్శలు




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభ్యర్థులకు తీవ్ర ఇబ్బందులు, వ్యతిరేక పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేయాల్సిన సమయంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అనవసరమైన ఒత్తిళ్లకు పాల్పడుతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగంలో ఎక్కడా లేని నిబంధనలతో ఇబ్బంది పెడుతున్నారని, ఇది పూర్తిగా ప్రభుత్వ కుట్రలో భాగమేనని వైయస్సార్సీపీ నాయకులు మండిపడుతున్నారు.
?ఎన్నికలకు అత్యంత కీలకమైన మరియు అవసరమైన ఎన్ఓసీ (బీూజ) సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళుతున్న వైయస్సార్సీపీ కార్యకర్తలు, అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని వేధింపులు కొనసాగుతున్నాయని సమాచారం. కార్యాలయాలకు వెళ్లిన వెంటనే పోలీసుల నుంచి ఫోన్ కాల్స్ రావడం, వాటి ద్వారా పరోక్షంగా బెదిరింపులకు గురిచేయడం వంటి ఘటనలు జరుగుతున్నాయని ఆ పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో అధికారులను అడ్డంపెట్టుకుని అక్రమాలకు పాల్పడాలని, తమ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోందని వైయస్సార్సీపీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు.

# మైతాపూర్ గానేగుట్ట వద్ద కోరుట్ల బస్సులు ఆపాలి!! శ్రీ గాయత్రి దేవి అలంకరణ రూపంలో మహితపూర్ దుర్గ దేవి..



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ కనక దుర్గ దేవి అమ్మవారి నవరాత్రు ల సందర్భంగా రెండవరోజు శ్రీ గాయత్రి దేవి అమ్మ వారి రూపంలో భక్తులకు అందరికి దర్శనం ఇచ్చారు. శ్రీ గిరి పర్వతం పైన ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ద లతో పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.. అనంతరం శ్రీ కనక దుర్గ దేవి ఆలయం శ్రీ గిరి పర్వతం పైన అక్కడికి వచ్చిన మహిళలు అందరు ఎంతో సంతోషం గా బతుకమ్మ ను అలంకరణ చేసి బతుకమ్మ ఆడుతూ పాటలు పడుతూ సంబరాలు చేసుకున్నారు. ఇక్కడికి వచ్చిన భక్తులు అందరికి అన్నప్రసాదం అందించారు.. నవరాత్రుల సందర్భంగా బస్సు ను ఆపండి. మహితపూర్ గ్రామములో ని గన్నే గుట్ట పైన జరుగుతున్న శ్రీ కనక దుర్గ దేవి నవరాత్రు ల సందర్భంగా గ్రమంలో ని ప్రజలు కాకుండా చుట్టూ పక్కల గల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు వస్తుండడం తో ఘన్నే గుట్ట వద్ద కోరుట్ల నుండి రాయికల్ పోవు ప్రతి బస్సు ను రిక్వెస్ట్ స్టాప్ క్రింద బస్సు లను ఆపాలని భక్తులు నాయకులు అందరు కోరుచున్నారు.

# ఎల్ నినో ప్రభావంతో హైదరాబాద్ జలాశయాలు ఎండిపోతాయన్న ప్రచారంలో వాస్తవం లేదు: హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
ఎల్ నినో ప్రభావంతో హైదరాబాద్ నగరానికి నీటిని సరఫరా చేసే జలాశయాలు నవంబర్ చివరి నాటికి ఎండిపోతాయని, నీటి సరఫరా నిలిచిపోతుందని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఎవీఔూదీ) స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రజలకు కీలక సూచనలు చేసింది.
ఎల్ నినో ప్రభావం కారణంగా జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గిపోయి, నగరంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందంటూ ప్రచారంలో ఉన్న సందేశాన్ని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఖండించింది. ఈ తరహా సందేశాన్ని తాము ఎక్కడా విడుదల చేయలేదని అధికారికంగా వెల్లడించింది. జలాశయాల్లో నీటి నిల్వలు, నీటి సరఫరా నిలిపివేతకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న సమాచారాన్ని నమ్మవద్దని సూచించింది.

**అధికారిక సమాచారాన్నే నమ్మాలి**
సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఫార్వార్డ్ సందేశాలను నిర్ధారించుకోకుండా నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు విజ్ఞప్తి చేసింది. నీటి సరఫరాకు సంబంధించి ఏవైనా మార్పులు, అంతరాయాలు లేదా ముఖ్యమైన వివరాలు ఉంటే ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారిక మాధ్యమాల ద్వారా వెల్లడించే సమాచారాన్నే పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది.
హైదరాబాద్ నగరంలో నీటి సరఫరాకు సంబంధించిన తాజా వివరాల కోసం హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారిక సమాచార మాధ్యమాలను అనుసరించాలని బోర్డు ప్రజలకు సూచించింది. తప్పుడు సమాచారాన్ని ఇతరులకు ఫార్వార్డ్ చేయకుండా, అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని కోరింది.

# పేరూరు స్వయంభు స్వామి ఆలయంలో రాజగోపురానికి భూమిపూజ



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
పేరూరు: గ్రామంలోని శ్రీ స్వయంభు స్వామేశ్వర స్వామి దేవాలయంలో రాజగోపుర నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రీక్కల కొండారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఇంద్రసేనారెడ్డి, గ్రామ కార్యదర్శి రాము పాల్గొన్నారు. ధర్మకర్తలు చిన్నబోయిన శ్రీనివాస్, పాండు నాయక్, జానపాటి వెంకన్న, సైదాచారి, దుండిగల నరసింహ, ఆలయ అర్చకులు రాకేష్ శర్మ తదితరులు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే గుండెగోని సాంబయ్య, కొండూరు శోభన్ బాబు, జానపాటి రామలింగయ్య, ఆనంద్ బాబు, గుంటక రాజు, ఆర్కపల్లి శ్రీనివాస్, మాజీ సోమసముద్రం చైర్మన్ గోపనబోయిన మంగయ్య, జానీ పాషా, గుండా లచ్చయ్య, గుండా కృష్ణయ్యతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
రాజగోపుర నిర్మాణ పనులు ప్రారంభం కానుండటంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని అఖిలపక్ష ధర్నా




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**
చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాకినాడలో ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ కళామందిర్, అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీగా చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా పక్షపాతం చూపుతోందని, ఏకపక్షంగా 13 కోట్ల ఓట్లతొలగింపునకుపాల్పడిందనిఆరోపించారు.
బీజేపీ కార్యకర్తగా వ్యవహరిస్తున్న సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడుతామన్నారు. శాంతియుతంగా ఆందోళన చేసిన జెన్-జీ విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టడం పిరికిపంద చర్య అన్నారు. అరెస్టు చేసిన 10 వేల మంది ఆందోళనకారులను వెంటనే విడుదల చేయాలని, తొలగించిన 13 కోట్ల ఓట్లను పునరుద్ధరించి ాx= ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దరణాల కోట శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు ఊట శ్రీను, కొప్పున కోటేశ్వరరావు, రామకుర్తి సూర్యనారాయణ, దొడ్డిపట్ల సుబ్బరాజు, గుణపు శ్రీనివాస్, సీపీఎం కన్వీనర్ రొంగల ఈశ్వరరావు, సీపీఎం ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మానికొండ లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక: ఓయూ వీసీ కుమార్.. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు..









**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12 :**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మొలుగరం కుమార్ అన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ, వాటిలో దైవత్వాన్ని దర్శించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని పేర్కొన్నారు. భావితరాలకు తెలంగాణ సంప్రదాయాలను పరిచయం చేస్తూ, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల, ఓయూ ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం అధ్యక్షతన, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మాయాదేవి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, అధ్యాపకులు, ఉద్యోగులకు ఆయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, ఉద్యోగినులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ పూల బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ సందడి చేశారు. వారి ఉత్సాహంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, ఆయన సతీమణి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం కూడా భాగస్వాములై బతుకమ్మ ఆడారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. స్వాతి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సి.ఎస్. స్వాతి, తెలుగు శాఖ ప్రొఫెసర్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటపాటలతో వేడుకలకు మరింత కళను తీసుకొచ్చారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం , అక్టోబర్,13, 2026
www.trinetnews.com

## జాతీయ లక్ష్యాలను కార్యాచరణగా మలచాలి: ఉపరాష్ట్రపతి

### దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలి.. ఇతర దేశాల సరిహద్దులను అతిక్రమించకూడదు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:**
జాతీయ వ్యూహం దేశ ధ్యేయాన్ని కార్యాచరణగా, జాతీయ సంకల్పాన్ని నిర్దిష్ట ఫలితాలుగా మలచాలని భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ (ఎన్‌డీసీ) 66వ కోర్సులో పాల్గొంటున్న అధికారులను ఉద్దేశించి సోమవారం ఆయన ప్రసంగించారు. "భారతదేశ మౌలిక విలువలు, జాతీయ ప్రయోజనాలు, జాతీయ లక్ష్యాలు" అనే అంశంపై మాట్లాడారు.ఇతర దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు కాకుండా, ఏ దేశమూ భారత్‌కు షరతులు నిర్దేశించకుండా ఉండేందుకు ప్రపంచంలో అగ్రగామి శక్తిగా ఎదగాలని భారత్ కోరుకుంటోందని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు.
పెద్దదైనా, చిన్నదైనా ప్రతి సార్వభౌమ దేశం సమానమేనని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, ఏ దేశమూ మరో దేశం సరిహద్దులను అతిక్రమించకూడదని పిలుపునిచ్చారు.



## ముకుట్ శిఖరాన్ని అధిరోహించిన భారత తీర రక్షక దళం

### 2027 ఎవరెస్ట్ యాత్రకు కీలక సన్నాహక ఘట్టం పూర్తి



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:**
భారత తీర రక్షక దళానికి (ఐసీజీ) చెందిన 17 మంది సభ్యుల పర్వతారోహణ బృందం 7,045 మీటర్ల ఎత్తైన ముకుట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించింది. డార్జిలింగ్‌లోని హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ (హెచ్‌ఎంఐ) నిపుణుల మార్గదర్శకత్వంలో అక్టోబరు 7న బృందం శిఖరాన్ని చేరుకుంది. యాత్రను పూర్తి చేసుకొని తిరిగివచ్చిన బృందానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సోమవారం డెహ్రాడూన్‌లో నిర్వహించిన ఘన కార్యక్రమంలో స్వాగతం పలికారు.
2027లో భారత తీర రక్షక దళ స్వర్ణజయంతి వేడుకల సందర్భంగా చేపట్టనున్న ఎవరెస్ట్ పర్వతారోహణకు సన్నద్ధమయ్యేందుకు బృందం 18 నెలలపాటు కఠోర శిక్షణ పొందుతోంది. ఆ శిక్షణ కార్యక్రమంలో ఐదో దశగా, చివరి కీలక సన్నాహక ఘట్టంగా ముకుట్ యాత్రను పూర్తి చేసింది. సెప్టెంబరు 15న ప్రారంభమైన ఈ యాత్రలో బృందం అక్టోబరు 1న మొదటి బేస్ క్యాంపును ఏర్పాటు చేసింది. అనంతరం అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించి శిఖరాన్ని చేరుకుంది. ఈ యాత్రలో పొందిన అనుభవం, నేర్చుకున్న పాఠాలు 2027 ఎవరెస్ట్ యాత్రకు తుది సన్నాహాల్లో కీలక పునాదిగా నిలవనున్నాయి.
బృందం ప్రదర్శించిన అసాధారణ పట్టుదల, ఓర్పును ముఖ్యమంత్రి ధామి ప్రశంసించారు. ఈ విజయం సాహసానికి, జాతీయ గర్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. క్లిష్టమైన హిమాలయ భూభాగంలో సమష్టిగా పనిచేసి విజయం సాధించిన బృందాన్ని భారత తీర రక్షక దళ అదనపు డైరెక్టర్ జనరల్ ఆనంద్ ప్రకాశ్ బడోలా అభినందించారు.

## పుణెలో ప్రారంభమైన అపార్క్ అంతర్జాతీయ సదస్సు

### వాతావరణ పరిశోధనలపై ప్రపంచ నిపుణుల చర్చలు.. అక్టోబరు 16 వరకు సమావేశాలు

**పుణె, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:**
వాతావరణ ప్రక్రియలు, శీతోష్ణస్థితిపై వాటి ప్రభావాలను అధ్యయనం చేసే 'అట్మాస్ఫెరిక్ ప్రాసెసెస్ అండ్ దెయిర్ రోల్ ఇన్ క్లైమేట్' (అపార్క్) సర్వసభ్య సమావేశం--2026 సోమవారం పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ (ఐఐటీఎం)లో ప్రారంభమైంది. నాలుగేళ్లకోసారి జరిగే ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. అక్టోబరు 12 నుంచి 16 వరకు జరిగే సదస్సులో ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, విధాన రూపకర్తలు పాల్గొంటున్నారు.
ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా. తుమ్మల శ్రీనివాస కుమార్ ముఖ్య అతిథిగా, ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) డిప్యూటీ సెక్రటరీ జనరల్ కో బారెట్ గౌరవ అతిథిగా వర్చువల్ విధానంలో హాజరయ్యారు. డబ్ల్యూఎంఓలో ప్రపంచ శీతోష్ణస్థితి పరిశోధన కార్యక్రమం (డబ్ల్యూసీఆర్‌పీ) శాస్త్రీయ అధికారి డా. హిందుమతి పళనిసామి, అపార్క్ సహాధ్యక్షురాలు డా. స్టెఫనీ ఇవాన్, జర్మనీకి చెందిన డా. హెల్గా గార్న్, ఐఐటీఎం సంచాలకుడు డా. సూర్యచంద్ర రావు, శాస్త్రీయ నిర్వహణ కమిటీ చైర్‌పర్సన్, ఐఐటీఎం శీతోష్ణస్థితి మార్పుల పరిశోధన కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ డా. సువర్ణ ఫడ్నవీస్ పాల్గొన్నారు.
యూరప్, అమెరికా ఖండాలు, దక్షిణాసియా, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా తదితర ప్రాంతాల నుంచి 550 మందికి పైగా ఈ సమావేశంలో భాగస్వాములవుతున్నారు. వీరిలో 250 మంది దేశీయ, 130 మంది విదేశీ ప్రతినిధులు కలిపి 380 మంది ప్రత్యక్షంగా హాజరవుతుండగా, సుమారు 180 మంది పరిశోధకులు వర్చువల్ విధానంలో పాల్గొంటున్నారు.
రుతుపవనాల అంచనాల మెరుగుదలపై ప్రధాన ప్రసంగం
ఐఐటీఎం సంచాలకుడు డా. సూర్యచంద్ర ఎ. రావు ప్రారంభ ప్రధాన ప్రసంగం చేశారు. రుతుపవనాల నమూనాల రూపకల్పనలో సిద్ధాంతపరంగా సాధ్యమయ్యే అంచనా సామర్థ్యానికి, వాస్తవ అంచనాల ఖచ్చితత్వానికి మధ్య అంతరాన్ని తగ్గించే మార్గాలను వివరించారు.
సదస్సుకు శాస్త్రీయ నాయకత్వం వహిస్తున్న వారిలో అపార్క్ సహాధ్యక్షులు డా. స్టెఫనీ ఇవాన్, జర్మనీ వాతావరణ సేవా సంస్థకు చెందిన డా. ఓలాఫ్ మోర్గెన్‌స్టెర్న్, డా. హిందుమతి పళనిసామి, కెనడాలోని టొరంటో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ పాల్ కుష్నర్, డా. సూర్యచంద్ర రావు, డా. సువర్ణ ఫడ్నవీస్ ఉన్నారు.ఆరు ప్రధాన అంశాలపై చర్చలు
డబ్ల్యూసీఆర్‌పీలో కీలక పరిశోధన ప్రాజెక్టుగా ఉన్న అపార్క్, వాతావరణ పరిశోధనల్లో కొత్తగా గుర్తించాల్సిన లోటుపాట్లు, శాస్త్రీయ భాగస్వామ్యాల బలోపేతం, సమాజ ప్రయోజనాల కోసం వాతావరణ సవాళ్లను ఎదుర్కొనే కార్యాచరణ ప్రణాళికలపై దృష్టి సారిస్తోంది.



సదస్సులో తొమ్మిది ప్రధాన ప్రసంగాలు, 17 ఆహ్వానిత ప్రసంగాలు, 41 పరిశోధనా ప్రసంగాలు కలిపి మొత్తం 67 మౌఖిక ప్రదర్శనలు, 400కు పైగా పోస్టర్ ప్రదర్శనలు ఉంటాయి. శాస్త్రీయ కార్యక్రమాన్ని ఆరు ప్రధాన అంశాల చుట్టూ రూపొందించారు.
- శీతోష్ణస్థితి వ్యవస్థను అధిక రిజల్యూషన్‌తో నమూనాల్లో ప్రతిబింబించడం.
- మారుతున్న శీతోష్ణస్థితిలో వాయుమండల సమ్మేళనం, దానిలోని మార్పులు.
- శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే కారకాల గతి, ఉష్ణగతిక ప్రభావాల గుర్తింపు.
- ఉష్ణమండలాల్లో వాయు ప్రసరణ, వాయుమండల సమ్మేళనం, తీవ్ర వాతావరణ ఘటనలు.
- ఉపరుతు కాలస్థాయి నుంచి దశాబ్దాల వరకు శీతోష్ణస్థితి అంచనాలు.
- సమాజ భాగస్వామ్యంతో, సమాజ ప్రయోజనాల కోసం అపార్క్ పరిశోధనలు.

శీతోష్ణస్థితి నమూనాల్లో కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ వినియోగం, వాయుమండల రసాయన శాస్త్రం, తీవ్ర వాతావరణ ఘటనల ముందస్తు అంచనాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రాథమిక పరిశోధన ఫలితాలను సమాజానికి ఉపయోగపడే ఆచరణాత్మక పరిష్కారాలతో అనుసంధానించడంపై కూడా చర్చించనున్నారు.
యువ పరిశోధకులకు అంతర్జాతీయ పరిచయాలు
120 మందికి పైగా విద్యార్థులు, 150 మంది పరిశోధనా వృత్తి ప్రారంభ దశలో ఉన్న శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. వారికి మార్గదర్శకత్వం, అంతర్జాతీయ నిపుణులతో పరిచయాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోస్టర్ ప్రదర్శనలు, ఉమ్మడి చర్చా వేదికల ద్వారా యువ పరిశోధకులు ప్రముఖ శాస్త్రవేత్తలతో నేరుగా సంభాషించి, కొత్త ఆలోచనలు, అంతర్జాతీయ పరిశోధన భాగస్వామ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం పొందనున్నారు.వాతావరణ పరిస్థితులు, ప్రపంచ శీతోష్ణస్థితి గతిశీలతను నియంత్రించే వాయుమండల కారకాలు, ప్రక్రియలను అర్థం చేసుకోవడమే అపార్క్ ప్రధాన లక్ష్యం. ఈ సమావేశంలో జరిగే చర్చలు భవిష్యత్ వాతావరణ పరిశోధనలకు కొత్త దిశలను నిర్దేశించనున్నాయి.

## నషా ముక్త్ భారత్ అభియాన్ పటిష్ట అమలుకు అన్ని జిల్లాల్లో ప్రత్యేక కార్యాచరణ

### – లోక్ భవన్ నుండి జిల్లా రెడ్‌క్రాస్ శాఖలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేసిన గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర రెడ్‌క్రాస్ చైర్మన్ ఎం. దానకిశోర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబరు 12 :**
యువతలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించి, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి అన్ని జిల్లాల్లో సమన్వయంతో కూడిన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర శాఖ ఛైర్మన్ ఎం. దానకిశోర్, ఐఏఎస్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఆదేశాల మేరకు, సోమవారం లోక్‌భవన్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లా రెడ్‌క్రాస్ శాఖల కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన నషా ముక్త్ భారత్ అభియాన్, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల అమలుపై గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఎం. దానకిశోర్,
రాష్ట్ర రెడ్‌క్రాస్ శాఖ జనరల్ సెక్రటరీ, సీఈఓ ప్రొఫెసర్ ఎ. శ్రీరాములు తో కలిసి సమీక్షించి, పలు సూచనలు చేశారు.

**నషా ముక్త్ భారత్ అభియాన్ -- జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు**
నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ అధికారికంగా ప్రారంభించనున్నారని దానకిశోర్ తెలిపారు. దసరా అనంతరం జిల్లాలవారీగా అవగాహన ర్యాలీలు, విద్యాసంస్థల్లో సదస్సులు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, ఇతర చైతన్య కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా రెడ్‌క్రాస్ శాఖలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లతో పాటు జాతీయ



సేవా పథకం, జాతీయ క్యాడెట్ దళం (ఎన్సీసీ ), స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లను భాగస్వాములను చేయాలనితెలిపారు. సంబంధిత విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, విద్యాసంస్థల యాజమాన్యాలతో సమన్వయం చేసుకుని ప్రచార కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను నిరంతర అవగాహన ఉద్యమంగా కొనసాగించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సభ్యత్వాన్ని గణనీయంగా పెంపొందించడంలో జిల్లా శాఖలు అందించినసహకారాన్నిదానకిషోర్అభినందించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యత్వాల పెంపులోనూ సాధించిన పురోగతిని ప్రస్తావిస్తూ, ఆయా సభ్యుల సేవలను రెడ్‌క్రాస్ కార్యక్రమాల్లో సముచితంగా వినియోగించుకోవాలని సూచించారు.

**టీబీ ముక్త్ భారత్ అభియాన్ -- బాధితులకు పౌష్టికాహార సహాయం**
టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయవ్యాధి బాధితులకు వైద్య చికిత్సతో పాటు అవసరమైన పౌష్టికాహార సహాయం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని దానకిశోర్ సూచించారు. ఇందుకోసం జిల్లా రెడ్‌క్రాస్ శాఖలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా క్షయవ్యాధి నియంత్రణ విభాగాలు (తో సమన్వయం చేసుకుని, పౌష్టికాహార సహాయం అవసరమైన బాధితులను గుర్తించాలని తెలిపారు.
స్థానిక దాతలు, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఇతర దాతల సహకారంతో అర్హులైన బాధితులకు పౌష్టికాహార కిట్లు లేదా తగిన ఆహార సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో లబ్ధిదారుల గుర్తింపు, పారదర్శకత, నిరంతర పర్యవేక్షణ, సంబంధిత వైద్య విభాగాలతో సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

**ప్రజారోగ్య పరిరక్షణలో రెడ్‌క్రాస్ పాత్ర**
యువత సంక్షేమం, ప్రజారోగ్య పరిరక్షణ, సామాజిక చైతన్యం పెంపొందించడం వంటి అంశాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తన సేవలను మరింత విస్తరించాలని దానకిశోర్ తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు జిల్లా శాఖలు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి, వాలంటీర్ల భాగస్వామ్యం, ప్రభుత్వ శాఖల సమన్వయం, దాతల సహకారం, కార్యక్రమాల పురోగతిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.
రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా రెడ్‌క్రాస్ శాఖలు సంబంధిత ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

## పథకాల సమన్వయంతో రైతుల ఆదాయం పెంచాలి: శివరాజ్‌సింగ్ చౌహాన్

### ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలకు సత్కారం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:**
క్షేత్రస్థాయిపరిస్థితులకు అనుగుణంగా విధానాలను రూపొందించి, ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తే ప్రతి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ పేర్కొన్నారు.
ఇదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన విధానానికి నిదర్శనమని అన్నారు.
న్యూఢిల్లీలోని పూసా ప్రాంగణంలో ఉన్న భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజనజాతీయసదస్సులో ఆయన ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 50కి పైగా జిల్లాల నుంచి హాజరైన కలెక్టర్లు, శాస్త్రవేత్తలు, ఉన్నతస్థాయి విధాన రూపకర్తలకు నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పథకం అమలులో అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలను సత్కరించారు. అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన భారత్ నిర్మాణానికి అధికారులు తమ పూర్తి శక్తిసామర్థ్యాలను వినియోగించాలని పిలుపునిచ్చారు.

**జిల్లా ప్రణాళికలపై ప్రతి నెలా సమీక్ష**
ప్రధానమంత్రిధన్‌ధాన్యకృషి యోజన ప్రణాళికలను ఢిల్లీలోని కార్యాలయాల్లో రూపొందించలేదని, స్థానిక పరిస్థితుల ఆధారంగా జిల్లా కలెక్టర్లే సిద్ధం చేశారని చౌహాన్ తెలిపారు. జిల్లా వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికల పురోగతిని కలెక్టర్లు తమ బృందాలతో కలిసి ప్రతి నెలా సమీక్షించాలని



సూచించారు. అమలు నెమ్మదిగా ఉన్న చోట శాఖల మధ్య సమన్వయాన్ని పెంచి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.వివిధ మంత్రిత్వ శాఖలు, సంస్థల కృషిని సమన్వయం చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని అనేక రెట్లు పెంచవచ్చని పేర్కొన్నారు. నీటి నిర్వహణకు జలశక్తి శాఖ, పంటల ప్రాసెసింగ్, విలువ జోడింపునకు ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ, సమష్టి కృషిని బలోపేతం చేసేందుకు సహకార శాఖ, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కలిసి పనిచేయాలని సూచించారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధిరంగాలనుకూడాఅనుసంధానించాలని అన్నారు.పరిశోధన ఫలితాలు రైతుల పొలాలకు చేరాలివ్యవసాయ పరిశోధనలకు, రైతులకు మధ్య ప్రత్యక్ష అనుసంధానాన్ని బలోపేతం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భారత వ్యవసాయ పరిశోధన మండలికి అనుబంధంగా పనిచేస్తున్న దాదాపు 16 వేల మంది శాస్త్రవేత్తల పరిశోధన ఫలితాలు రైతుల పొలాలకు నేరుగా చేరాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఈ దిశగా కృషి చేయాలని సూచించారు.వరి కోత అనంతరం పప్పుధాన్యాలు, నూనెగింజల సాగువ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉన్న, పంటల సాగు తీవ్రత తగ్గిన లేదా సంస్థాగత రుణాలు తగినంతగా అందని 100 జిల్లాలకు ఈ పథకం ప్రాధాన్యం ఇస్తోందని చౌహాన్ తెలిపారు. వరి కోత అనంతరం సాగు చేయకుండా వదిలేస్తున్న భూముల్లో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ఉద్యమ స్థాయిలో ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల భూమి వినియోగం మెరుగుపడి, వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. ముఖ్యంగా తూర్పు భారతదేశం, వెనుకబడిన జిల్లాల్లో కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని మరింత విస్తరించి, సంస్థాగత వ్యవసాయ రుణాలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధునాతన వ్యవసాయ సాంకేతికతను అనుసరించేందుకు, మెరుగైన విత్తనాలు, ఎరువులు వినియోగించేందుకు రైతులకు పెట్టుబడి అవసరమని పేర్కొన్నారు. దృఢ సంకల్పంతో పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని, వ్యవసాయాభివృద్ధిని వేగవంతం చేయాలని కలెక్టర్లకు పిలుపునిచ్చారు.

## ఇబ్సామార్--9 విన్యాసాల్లో పాల్గొననున్న ఐఎన్ఎస్ తర్కష్

### భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నౌకాదళాల సంయుక్త సముద్ర విన్యాసాలు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:**
భారత్--బ్రెజిల్--దక్షిణాఫ్రికా సంయుక్త సముద్ర విన్యాసాల తొమ్మిదో విడత 'ఇబ్సామార్--9, 2026'లో పాల్గొనేందుకు భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ తర్కష్ దక్షిణాఫ్రికాకు విదేశీ మోహరింపులో ఉంది. అధునాతన గైడెడ్ మిసైల్ స్టెల్త్ ఫ్రిగేట్ అయిన ఈ యుద్ధనౌక భాగస్వామ్యం సముద్ర సహకారం పట్ల భారత్ నిబద్ధతను చాటుతోంది.మూడు దేశాల నౌకాదళాలు కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంచడం, సముద్ర సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర అవగాహనను పెంపొందించడం ఈ త్రైపాక్షిక విన్యాసాల ప్రధాన లక్ష్యం. భారత్--బ్రెజిల్--దక్షిణాఫ్రికా (ఇబ్సా) సహకార వేదిక కింద 2008 నుంచి రెండేళ్లకోసారి ఇబ్సామార్ విన్యాసాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి శిక్షణ, సముద్ర కార్యకలాపాల్లోఉత్తమ పద్ధతుల ఆదానప్రదానాలకు ఇవి కీలక వేదికగా నిలిచాయి.ఈ విన్యాసాల్లో సముద్ర ఉపరితల యుద్ధం, వైమానిక దాడుల నిరోధం, జలాంతర్గాముల వ్యతిరేక యుద్ధం, నౌకాదళ వైమానిక కార్యకలాపాలు, సముద్రంలో అనుమానిత నౌకలను అడ్డగించడం వంటి



అంశాలపై సాధన చేయనున్నారు. నౌకల్లోకి ప్రవేశించి తనిఖీలు, సోదాలు, స్వాధీనం చేసుకునే ప్రక్రియలు (వీబీఎస్ఎస్), సముద్ర దోపిడీ నిరోధక చర్యలు, గాలింపు--రక్షణ కార్యకలాపాలు, నౌకలకు జరిగిన నష్టాన్ని నియంత్రించడం, అగ్నిమాపక సాధనలతోపాటు వృత్తిపరమైన పరస్పర చర్చలు కూడా ఉంటాయి.హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర సహకారం, భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా ఈ విడతవిన్యాసాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'సముద్ర రంగంలో ఉమ్మడి భవిష్యత్తు వైపు కలిసికట్టుగా మరింత బలంగా' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఇబ్సామార్--9, సముద్ర సవాళ్లను ఎదుర్కొనేందుకు సమష్టి భద్రత, సన్నద్ధతను పెంపొందించనుంది.దక్షిణాఫ్రికా నౌకాదళం తరపున ఎస్ఏఎస్ అమటోలా, ఎస్ఏఎస్ కింగ్ సెఖుఖునే--1, ఎస్ఏఎస్ ఆడమ్ కోక్--3 యుద్ధనౌకలతోపాటు ఎస్ఏఎస్ మంతాటిసి జలాంతర్గామి పాల్గొననున్నాయి. బ్రెజిల్ తరపున ఒక లింక్స్ హెలికాప్టర్‌తో బీఎన్ఎస్ బరోసో, భారత్ తరపున ఒక చేతక్ హెలికాప్టర్‌తో ఐఎన్ఎస్ తర్కష్ విన్యాసాల్లో భాగస్వామ్యం కానున్నాయి.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం , అక్టోబర్,13, 2026
www.trinetnews.com

## శాస్త్ర, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేస్తున్న భారత్--యూకే

### ఎనిమిదో సైన్స్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సమావేశంలో పరిశోధనలు, వాణిజ్యీకరణపై చర్చ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026: శాస్త్ర పరిశోధనలు, ఆవిష్కరణలు, అధునాతన సాంకేతికతల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా భారత్--యూకే ఎనిమిదో సైన్స్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఎస్ఐసీ) సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. కేంద్ర శాస్త్ర--సాంకేతిక, భూ విజ్ఞాన శాస్త్రాల శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డా. జితేంద్రసింగ్, యూకే మంత్రి జోనాథన్ రేనాల్డ్స్ సమావేశంలో పాల్గొన్నారు.



ద్వైపాక్షిక శాస్త్ర, ఆవిష్కరణ సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించారు. పరిశోధనా భాగస్వామ్యాలను విస్తరించడం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో సహకారం, శాస్త్రీయ పరిశోధన ఫలితాలను ఆచరణాత్మక అనువర్తనాలుగా మార్చే అవకాశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా డా. జితేంద్రసింగ్, జోనాథన్ రేనాల్డ్స్ సంయుక్తంగా బ్రిక్--సీడీఎఫ్డీ--ఓఎన్టీ ఇండియా జీనోమిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించారు. కేంద్ర బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి, బయోటెక్నాలజీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (బ్రిక్) డైరెక్టర్ జనరల్ డా. రాజేశ్ ఎస్. గోఖలే, బ్రిక్--సీడీఎఫ్డీ సంచాలకుడు ప్రొఫెసర్ ఉల్లాస్ కొల్తూర్--సీతారామ్, ఆక్స్‌ఫర్డ్ నానోపోర్ టెక్నాలజీస్ ముఖ్య ఆర్థిక అధికారి నిక్ కెహర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పరిశ్రమల ఆధారిత పరిశోధనలకు ప్రాధాన్యం**

భారత్--యూకే పరిశోధన, ఆవిష్కరణ అవగాహన ఒప్పందం, టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్, భారత్--యూకే విజన్--2035 ఆధారంగా సహకారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ఆవిష్కర్తల మధ్య భాగస్వామ్యాలకు ఈ విధానాలు పునాదిగా నిలుస్తున్నాయి.

పరిశ్రమల ఆధారిత పరిశోధన, సాంకేతికతల వాణిజ్యీకరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. కేంద్ర శాస్త్ర--సాంకేతిక విభాగం, ఇన్నోవేట్ యూకే సహకారంతో కొత్త మేధో సంపత్తి, సాంకేతికతలు, ప్రక్రియలు, నమూనాలను అభివృద్ధి చేసే ఉమ్మడి పారిశ్రామిక పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు అందిస్తున్నారు. అధునాతన తయారీ, పవర్ ఎలక్ట్రానిక్స్, నికర శూన్య ఉద్గార సాంకేతికతల రంగాల్లో ఎనిమిది ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని అంగీకరించారు. ఇవి వివిధ అమలు దశల్లో ఉన్నాయి.

**ఏఐ, క్వాంటం సహా వ్యూహాత్మక రంగాల్లో సహకారం**

కృత్రిమ మేధ, క్వాంటం సాంకేతికతలు, సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలు, అధునాతన పదార్థాలు, బయోటెక్నాలజీ, టెలికమ్యూనికేషన్లు, నికర శూన్య ఉద్గార సాంకేతికతల్లో సహకారాన్ని విస్తరించే అవకాశాలను పరిశీలించారు. ఇరు దేశాల పరస్పరపూరక పరిశోధనా సామర్థ్యాలను వినియోగించి, పారిశ్రామిక, సామాజిక అవసరాలకు ఉపయోగపడే సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు.

సూక్ష్మజీవ నిరోధక ఔషధాలకు ప్రతిఘటన, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, శీతోష్ణస్థితి--వాతావరణ శాస్త్రం, భూసంబంధిత ప్రకృతి ప్రమాదాలు, అధునాతన తయారీ, మౌలిక శాస్త్రాల్లోనూ ఉమ్మడి పరిశోధనలు కొనసాగుతున్నాయి. దక్షిణాసియా రుతుపవనాలతో ముడిపడిన ప్రకృతి విపత్తులు, మెరుగైన వాతావరణ నమూనాలు, ప్రమాదాల ఆధారిత ముందస్తు అంచనాలు వాతావరణ పరిశోధన సహకారంలో భాగంగా ఉన్నాయి.

**ఇరు దేశాల ఉన్నతాధికారుల భాగస్వామ్యం**

భారత ప్రతినిధి బృందంలో ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు ప్రొఫెసర్ అజయ్ సూద్, శాస్త్ర--సాంకేతిక విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ ఉమేశ్ వాఘ్‌మారే, బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి డా. రాజేశ్ గోఖలే, భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ కార్యదర్శి డా. తుమ్మల శ్రీనివాస కుమార్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ సీఈఓ డా. శివకుమార్ కల్యాణరామన్, టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు కార్యదర్శి డా. రాజేశ్ పాఠక్ తదితరులు పాల్గొన్నారు.

జోనాథన్ రేనాల్డ్స్ నేతృత్వంలోని యూకే బృందంలో భారత్‌లో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్, డిప్యూటీ హైకమిషనర్ బెన్ మెల్లర్, తాత్కాలిక పర్మనెంట్ సెక్రటరీ అమాండా బ్రూక్స్, వాణిజ్య కమిషనర్ హర్జిందర్ కాంగ్, అంతర్జాతీయ విభాగం **డైరెక్టర్ రీస్ బోవెన్ తదితరులు ఉన్నారు.**

పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, ఆవిష్కరణ వ్యవస్థల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సమావేశం పునరుద్ఘాటించింది. ఉమ్మడి సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలు అందించేలా శాస్త్రీయ సామర్థ్యాలను వినియోగించేందుకు నిరంతర సహకారం కొనసాగించాలని ఇరుపక్షాలు అభిప్రాయపడ్డాయి.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం జర్నలిస్టుల కృషి

హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్,అక్టోబర్ 12 : బోయిగూడలోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 8,9,10 తరగతులకు అనుమతి మంజూరు చేయాలని పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఈ.చంద్రశేఖర్ (సాక్షి), ప్రధాన కార్యదర్శి బి. నర్సింగరావు (నమస్తే తెలంగాణ) కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా (ఐఏఎస్) ను సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆమె ఛాంబర్ కలిసి మేకలమండి పాఠశాలను పదో తరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కె.సీతా దయాకర్ రెడ్డి లు ఇచ్చిన సిఫారసు లేఖలను వారు ఆమెకు అందజేశారు.



ఎక్కువమంది పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలను అప్ గ్రేడ్ చేయాలని చంద్రశేఖర్ కోరగా డాక్టర్ యోగితా రాణ సానుకూలంగా స్పందించారు. తప్పకుండా పరిశీలించి వీలైనంత త్వరగా అనుమతి మంజూరు చేసేందుకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కే మల్లికార్జున్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. స్వరూప, టీచ్ ఫర్ ఇండియా టీచర్ హిమబిందు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పై నిర్లక్ష్యం వద్దు సీఎం చంద్రబాబు

హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12: ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంచేయవద్దని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం రాజధాని అమరావతిలోని ఆర్టీజీఎస్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో అందుతున్న ప్రభుత్వ సేవల గురించి అధికారులను ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం పీజీఆర్ఎస్ విధానం ద్వారా ప్రజల సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరించగలుగుతున్నామని అన్నారు. మరింత వేగంగా, సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ఆదేశించారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నోడల్ అధికారులు ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత వాటిని పరిష్కరించే విషయంలో ఉద్యోగులకు, అధికారులకు జవాబుదారీతనం ఉండేలా చూడాలని సూచించారు. అయితే వివిధ శాఖలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేస్తున్న జీవోలను వక్రీకరిస్తూ ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపుతున్నారని వివరించారు.




ముఖ్యంగా రెవెన్యూ శాఖ జారీ చేసిన జీవోలపై ఈ తరహా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అలంకార చేపల పెంపకానికి శాస్త్రీయ పద్ధతులు అవసరం

### మదురై మత్స్య క్లస్టర్‌ను సందర్శించిన కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి డా. అభిలాక్ష్

మదురై, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026: అలంకారచేపల పెంపకాన్ని అభివృద్ధి చేసేందుకు నాణ్యమైన సంతానోత్పత్తి చేపలు, శాస్త్రీయ ప్రజనన పద్ధతులు, జీవ భద్రత, మార్కెట్ అనుసంధానాలపై దృష్టి సారించాలని కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి డా. అభిలాక్ష్ లిఖి సూచించారు. సోమవారం తమిళనాడులోని మదురై జిల్లా మేలూరు పరిధిలోని ముక్కంపట్టి గ్రామంలో ఉన్న పడిమునీశ్వరర్ సమీకృత అలంకార చేపల పెంపక కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద కేంద్ర ప్రభుత్వం మదురైను అలంకార చేపల పెంపక క్లస్టర్‌గా గుర్తించింది. ఈ రంగంలో పురోగతి, అభివృద్ధి అవకాశాలనుపరిశీలించడం,చేపలపెంపకందారులు, పారిశ్రామికవేత్తలతో చర్చించడం, క్లస్టర్ అభివృద్ధిని మరింత

**బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ పర్యటన సాగింది.**



చేపల రకాలు, సంతానోత్పత్తికి ఉపయోగించే చేపలు, చేప పిల్లల లభ్యత, నీటి నాణ్యత, జలచరాల ఆరోగ్యం, రవాణా, మార్కెటింగ్ అంశాలపై లిఖి రైతులతో చర్చించారు. శాస్త్రీయ ప్రజనన, పెంపక పద్ధతులను అనుసరించాలని, అధిక విలువ కలిగిన దేశీయ చేపల జాతులను ప్రోత్సహించాలనిసూచించారు. సాంకేతికత, సంస్థాగతరుణాలు,మార్కెట్లనుఅందిపుచ్చుకునేంద ుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

దేశవ్యాప్తంగా గుర్తించిన 34 మత్స్య క్లస్టర్లను సమన్వయ చర్యలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఉత్పత్తి, అవసరమైన వనరుల సరఫరా, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, ప్రాసెసింగ్, విలువ జోడింపు, బ్రాండింగ్, రవాణా, మార్కెట్ అనుసంధానాలను ఈ విధానంలో భాగంగా బలోపేతం చేస్తున్నామని వివరించారు. ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు ఉన్న లోటుపాట్లను పరిష్కరించి, పోటీతత్వాన్ని పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం దీని లక్ష్యమని పేర్కొన్నారు.

**రూ.25 లక్షలతో పెంపక కేంద్రం ఏర్పాటు**

పీఎంఎంఎస్‌వై కింద రూ.25 లక్షల ప్రాజెక్టు వ్యయంతో పడిమునీశ్వరర్ సమీకృత అలంకార చేపల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ గప్పీ, ప్లాటీ, మాలీ, స్వోర్డ్‌టెయిల్, గోల్డ్‌ఫిష్, కోయి కార్ప్, సిక్లిడ్స్, ఫైటర్ చేపలు సహా 30కి పైగా రకాలను ఉత్పత్తి చేసి పెంచుతున్నారు. ఏటా నాలుగు ఉత్పత్తి చక్రాల ద్వారా సుమారు రెండు లక్షల అలంకార చేప పిల్లలను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ కేంద్రం అంచనా వార్షిక ఆదాయం రూ.3.75 లక్షలు. ఇక్కడ పెంచిన చేపలను తమిళనాడు, కేరళలోని దేశీయ మార్కెట్లకు సరఫరా చేస్తున్నారు.

## స్వదేశీ సాంకేతికతల వాణిజ్యీకరణకు కీలక ముందడుగు

### టెక్నాలజీల వాణిజ్యీకరణ కేటలాగ్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026: పరిశోధనఫలితాలనుపరిశ్రమలకు అనుసంధానించేందుకు రూపొందించిన సాంకేతికతల వాణిజ్యీకరణ కేటలాగ్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి జి. కిషన్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. కేంద్ర గనుల శాఖ శాస్త్ర--సాంకేతిక కార్యక్రమం, ఎలక్ట్రానిక్స్--సమాచార సాంకేతిక శాఖ, శాస్త్ర--సాంకేతిక విభాగం, పరిశ్రమల ప్రాయోజిత కార్యక్రమాల కింద అభివృద్ధి చేసిన సాంకేతికతలను ఇందులో పొందుపరిచారు.స్వదేశీసాంకేతికతలనుపరిశ్రమలకు పరిచయం చేయడం, వాటి బదిలీ, వినియోగం, వాణిజ్యీకరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ నిధులతో చేపట్టిన పరిశోధనలు, పరిశ్రమల సహకారంతో నిర్వహించిన ప్రాజెక్టుల్లో అభివృద్ధి చెందిన సాంకేతికతలను క్రమబద్ధంగా నమోదు చేసి, వాటికి విస్తృత ప్రాచుర్యం కల్పించనున్నారు. సాంకేతికతల అభివృద్ధిదారులు, పరిశోధనా సంస్థలు, ప్రయోగశాలలు, అంకుర సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఇతర పారిశ్రామిక సంస్థలను అనుసంధానించే ఉమ్మడి వేదికగా ఈ కేటలాగ్ పనిచేయనుంది. వినియోగ అవకాశాలున్న స్వదేశీ సాంకేతికతలను పరిశోధన--అభివృద్ధి దశ నుంచి పారిశ్రామిక అనువర్తనాలదశకుతీసుకెళ్లేందుకుతోడ్పడనుంది.

అనేక పరిశోధన--అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా వినూత్న ప్రక్రియలు, నమూనాలు, ప్రయోగాత్మక స్థాయి సాంకేతికతలు, పేటెంట్లు, వాణిజ్యపరంగా ఉపయోగపడే పరిష్కారాలు రూపొందాయి. అయితే, వీటి వివరాలు వేర్వేరు ప్రాజెక్టు నివేదికలు, సంస్థల వద్ద విడివిడిగా ఉన్నాయి. ఈ లోటును అధిగమించేందుకు ధ్రువీకరించిన సాంకేతిక సమాచారాన్ని పరిశ్రమలు, సాంకేతికతలను స్వీకరించాలనుకునే సంస్థలకు అందుబాటులో ఉండే ఒకే సమాచార భాండాగారంలో సమీకరించనున్నారు.

ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కోసం ప్రధాన పరిశోధకులు, సహ ప్రధాన పరిశోధకులు, అమలు సంస్థలు, సాంకేతికతల అభివృద్ధిదారుల నుంచి ప్రామాణికమైన, ధ్రువీకరించిన సాంకేతిక వివరాలను సత్యభామ పోర్టల్ ద్వారా కేంద్ర గనుల శాఖ కోరుతోంది. సమర్పించిన సమాచారం ఆధారంగా పరిశోధన ఫలితాలను అంచనా వేయడం, సాంకేతిక వివరాలను ధ్రువీకరించడం, సాంకేతిక పరిచయ పత్రాలను రూపొందించడం, వాణిజ్యీకరణకు అవకాశమున్న సాంకేతికతలను గుర్తించడం చేపట్టనున్నారు.

పరిశోధన ఫలితాలను ఆచరణాత్మక పారిశ్రామిక పరిష్కారాలుగా మార్చి, ఆర్థిక విలువను పెంచేందుకు ఈ కేటలాగ్ దోహదపడనుంది. దేశంలో సాంకేతికత ఆధారిత, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన ఆవిష్కరణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇది కీలక అడుగుగా నిలవనుంది.సాంకేతిక వివరాల సమర్పణకు: సత్యభామ పోర్టల్

## కార్బన్ మార్కెట్లపై భారత్--ఈయూ చర్చలు

### సాంకేతిక సహకారం, నిరంతర సంభాషణ బలోపేతానికి అంగీకారం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026: కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శి పంకజ్ అగర్వాల్ సోమవారం న్యూఢిల్లీలో యూరోపియన్ కమిషన్ పన్నులు, కస్టమ్స్ యూనియన్ విభాగం డైరెక్టర్ జనరల్ గెరాసిమోస్ థామస్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. భారత్‌లో కార్బన్ మార్కెట్ అభివృద్ధి, యూరోపియన్ యూనియన్ కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం (సీబీఏఎం), సాంకేతిక సహకారాన్ని విస్తరించే అవకాశాలపై చర్చించారు.



కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ పథకం (సీసీటీఎస్) కింద భారత్ సాధించిన పురోగతిని పంకజ్ అగర్వాల్ వివరించారు. ఇందులో భాగంగా 490 పారిశ్రామిక యూనిట్లకు ఉద్గార తీవ్రత తగ్గింపు లక్ష్యాలను నోటిఫై చేసినట్లు తెలిపారు. దేశీయ కార్బన్ మార్కెట్ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కూడా వివరించారు.దేశ విద్యుత్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యంలో శిలాజేతర ఇంధన వనరుల వాటా పెరుగుతోందని పేర్కొన్నారు. మొత్తం558గిగావాట్లస్థాపితవిద్యుత్ సామర్థ్యంలో శిలాజేతర వనరుల సామర్థ్యం 308 గిగావాట్లుగా ఉందని తెలిపారు.కార్బన్ మార్కెట్ అభివృద్ధిలో భారత్ పురోగతిని ఈయూ ప్రతినిధులు ప్రశంసించారు.సీబీఏఎంఅమలుకుసంబంధించిన తాజా పరిణామాలను వివరించారు. కార్బన్ ధర నిర్ణయ విధానాల గుర్తింపు, ఉద్గారాల పర్యవేక్షణ, నివేదన, ధ్రువీకరణ (ఎంఆర్‌వీ) వ్యవస్థలు, సామర్థ్యాభివృద్ధిపై సాంకేతిక సంప్రదింపులను కొనసాగించేందుకు ఇరుపక్షాలు ఆసక్తి వ్యక్తం చేశాయి.కార్బన్ మార్కెట్లు, సీబీఏఎం సంబంధిత పద్ధతులు, పరస్పర ప్రయోజనాలున్న ఇతర అంశాల్లో సహకారాన్ని బలోపేతం చేయాలని, నిరంతర చర్చలు కొనసాగించాలని ఇరుపక్షాలు అంగీకరించాయి.

## అక్టోబరు 22న అన్ని రైల్వే స్టేషన్లలో 'రైల్ జన సంవాద్'

### లక్ష ప్రదేశాల శుభ్రత.. స్క్రాప్ విక్రయాలతో రూ.600 కోట్ల ఆదాయం లక్ష్యం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026: ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యమిస్తూ అక్టోబరు 22న దేశవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో 'రైల్ జన సంవాద్' నిర్వహించనున్నట్లు భారతీయ రైల్వే తెలిపింది. పెండింగ్ అంశాల పరిష్కారానికి చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమం--6 (ఎస్‌సీడీపీఎం--6)లో భాగంగా ఈ కార్యక్రమం జరగనుంది. యువత భాగస్వామ్యానికి ప్రత్యేక వేదికగా 'రైల్ జన యువ సంవాద్'ను కూడా చేపడుతున్నారు.



ప్రత్యేక ప్రచార కార్యక్రమం పురోగతిపై అక్టోబరు 8న రైల్వే బోర్డు కార్యదర్శి అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జోనల్ రైల్వేల అదనపు జనరల్ మేనేజర్లు, డివిజనల్, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు, ముఖ్య ప్రజాసంబంధాల అధికారులు, ఉత్పత్తి యూనిట్ల జనరల్ మేనేజర్లు, రైల్వే ప్రభుత్వ రంగ సంస్థల అధిపతులు, శిక్షణ సంస్థల డైరెక్టర్ జనరళ్లు, రైల్వే బోర్డు అధికారులు, క్షేత్రస్థాయి నోడల్ అధికారులు పాల్గొన్నారు.ఈ నెలాఖరులోగా లక్ష ప్రదేశాలను శుభ్రపరచడం, ఏడు లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఖాళీ చేసి వినియోగంలోకి తీసుకురావడం, స్క్రాప్, ఈ--వ్యర్థాల విక్రయం ద్వారా రూ.600 కోట్ల ఆదాయం సమకూర్చుకోవడం లక్ష్యంగా నిర్ణయించారు. కొలవగల ఫలితాలు సాధించడం, పెండింగ్ అంశాలను సకాలంలో పరిష్కరించడంపై సమీక్షలో దృష్టి సారించారు.

ఈ ఏడాది కార్యక్రమంలో ఈ--వ్యర్థాలను సమర్థంగా సేకరించడం, వేరు చేయడం, పారవేయడానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ--వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2022 ప్రకారం వాటిని నిర్వహించడం, సాధారణ ఆర్థిక నిబంధనలకు అనుగుణంగా స్క్రాప్‌ను విక్రయించడం చేపడుతున్నారు.

వ్యర్థాలతో ఉపయోగకరమైన, ఆకర్షణీయమైన రూపాలను సృష్టించే 'వేస్ట్ టు వండర్' సహా ఉత్తమ పద్ధతులను గుర్తించి, రైల్వే వ్యవస్థ అంతటా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి :



**హైదరాబాద్, అక్టోబర్ 12 (ట్రైనెట్ న్యూస్ ):**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమా ర్ రాజీనామా చేయాలని డిమాండ్ చే స్తూ, సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఢిల్లీ లోని తెలంగా ణ భవన్ నుంచి బారాఖం బా మీదుగా సుప్రీంకోర్టు వరకు నిర్వహిం చిన ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ప లువురు మంత్రులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని త మ నిరసన ను వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మె ల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజా స్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించడం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడడం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ తన నిర సనను తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త కాం గ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల తో కలిసి ఎన్నికల వ్యవస్థలో పారదర్శ కత, ప్రజా స్వామ్య విలువల పరిరక్షణ కోసం పార్టీ చేపట్టిన ఆందోళనకు తన సంఘీభావాన్ని తెలిపారు.

# కరువుకు శాశ్వత పరిష్కారం.. 'నాలుగు నీటి భావన' రిడ్జ్ టు వ్యాలీ విధానంతో భూగర్భ జలాల పెంపు




ఎకరాకు రూ.15 వేలతో నీటి సంరక్షణ సాధ్యం: మర్రి శశిధర్‌రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

దేశాన్ని పట్టిపీడిస్తున్న కరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రముఖ ఇంజినీర్ స్వర్గీయ టి.హనుమంతరావు రూపొందించిన 'నాలుగు నీటి భావన'ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని మాజీ ఎన్‌డీఎంఏ వైస్ చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి సూచించారు. కొండ ప్రాంతాల నుంచి లోతట్టు ప్రాంతాల వరకు వర్షపు నీటిని సమగ్రంగా సంరక్షించే 'రిడ్జ్ టు వ్యాలీ' విధానం ద్వారా భూగర్భ జలాలను పెంచడంతోపాటు వ్యవసాయానికి నీటి భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా అమలు చేస్తున్న నీటి సంరక్షణ కార్యక్రమాలకు భిన్నంగా, ఒక ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా మట్టి, వృక్ష సంబంధ పనులను సమగ్రంగా చేపట్టడం ఈ విధానం ప్రత్యేకత అని వివరించారు. దీనివల్ల వర్షపు నీరు వృథాగా ప్రవహించకుండా భూమిలోకి ఇంకి, భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు.

**గెట్టిగారిపల్లి విజయవంతమైన ఉదాహరణ**

2001లో తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో ఈ విధానాన్ని అమలు చేసినప్పుడు మంచి ఫలితాలు వచ్చాయని శశిధర్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని గెట్టిగారిపల్లి గ్రామం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014, 2015లో వరుసగా కరువు పరిస్థితులు ఎదురైనా ఆ గ్రామం నిలదొక్కుకుందని వివరించారు. ఈ విధానాన్ని విస్తృతంగా అమలు చేస్తే నేల కోతను తగ్గించడంతోపాటు భూగర్భ జలాల పెంపు, కరువు సమయంలో నీటి లభ్యత మెరుగుదలకు అవకాశం ఉంటుందన్నారు.

**ఎకరాకు రూ.15 వేలతో అమలు**

ప్రస్తుత ధరల ప్రకారం 'నాలుగు నీటి భావన' అమలుకు ఎకరాకు సుమారు రూ.15 వేల వ్యయం అవుతుందని అంచనా వేశారు. అనుకూల ప్రాంతాల్లో ఈ విధానాన్ని అమలు చేస్తే వ్యవసాయానికి నీటి భరోసా కల్పించడంతోపాటు తాగునీటి కొరతను తగ్గించి, వలసలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో తాత్కాలిక సహాయక చర్యలకే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక నీటి సంరక్షణ వ్యూహాలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూమిలోకి ఇంకేలా చేసి, అవసరమైనప్పుడు వినియోగించుకునే ఈ విధానాన్ని శాస్త్రీయంగా పరిశీలించి అనుకూల ప్రాంతాల్లో సమర్థంగా అమలు చేయాలని కోరారు.

# ఆర్టీసీ యూనియన్ ఎన్నికలపై ఈయూ కూటమి నేతలకు జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి కౌంటర్



**ఓడినా కార్మికుల పక్షాన పోరాటం ఆపేది లేదు.. ఓట్ల శాతంపై తప్పుడు ప్రచారం చేయొద్దు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12 :**

ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన ఈయూ కూటమి నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ఫలితాలపై వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి

అశ్వత్థామ రెడ్డి తో కలసి ఆయన మాట్లాడారు. ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో టిడబ్ల్యూయూ కూటమికి 48 శాతం ఓట్లు వచ్చాయని, ఈయూ కూటమికి 52 శాతం ఓట్లు వచ్చినట్లు రాజిరెడ్డి పేర్కొన్నారు. అయితే, సోషల్ మీడియాలో తమకు 90 శాతం ఓట్లు వచ్చాయని ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. ఎన్నికల్లో తమకు సుమారు 14 వేల ఓట్లు వచ్చాయని, ఇరు కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 4 వేల మేరకే ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను పక్కనపెట్టి గొప్పలు చెప్పుకోవడం తగదని హితవు పలికారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పటికీ తాము కార్మికుల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని మొగుళ్ల రాజిరెడ్డి స్పష్టం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల గెలుపోటములతో సంబంధం లేకుండా కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

ఓ ఛానల్‌లో వెంకన్న మాట్లాడుతూ, ఆర్టీసీ ఎన్నికలతో రాజిరెడ్డికి ఏం సంబంధమని ప్రశ్నించడంపై ఆయన స్పందించారు. జలమండలి యూనియన్ ఎన్నికల్లో తాను భారీ మెజారిటీతో విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మికుల సమస్యలపై మాట్లాడే హక్కు తనకు ఉందనే విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. కొన్ని డిపోలో రెండు, మూడు ఓట్లుతో వెనుకంజ లో ఉన్నామని, 17 న పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉందని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ డిపోల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు ఈయూ కూటమి తరుపున డబ్బులు పంచారని నా దగ్గర ఆధారాలు ఉన్నాయని ఆయన అన్నారు.

# ప్రపంచ కార్ల తయారీ కేంద్రంగా భారత్: పీయూష్ గోయల్ అధునాతన సాంకేతికతతోపాటు ఉపాధి కల్పనకు ప్రాధాన్యం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతలను అందిపుచ్చుకోవడంతోపాటు, ఉపాధి కల్పనకు, వ్యాపారాల విస్తరణకు అవకాశమున్న రంగాలను గుర్తించే ద్విముఖ వ్యూహంతో ముందుకు సాగాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో సోమవారం జరిగిన 'ఢిల్లీ డైలాగ్: భవిష్యత్తుకు సిద్ధమైన భారత్ కోసం విధానాలు' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

ప్రపంచ మార్కెట్‌లో భారత్ భాగస్వామ్యాన్ని పెంచుతూ వ్యాపార సంస్థలు, అంకుర సంస్థలు, యువతకు కొత్త అవకాశాలు కల్పించడమే లక్ష్యమని గోయల్ తెలిపారు. యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు వచ్చేలా అనుకూల వాతావరణాన్ని ఏర్పరచాలని అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో కొత్త అవకాశాలుస్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా ప్రపంచ మార్కెట్లతో భారత్ సంబంధాలు విస్తరిస్తున్నాయని మంత్రి చెప్పారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భాగస్వామ్యం ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. వస్త్రాలు, పాదరక్షలు, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో భారత్‌కు ఉన్న బలాలను వినియోగించుకుంటూనే, అధునాతన సాంకేతికతలు, నాణ్యమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పొందేందుకు అవకాశాలు పెరుగుతాయని వివరించారు. స్వావలంబన దిశగా సాగుతున్న భారత్ ప్రపంచానికి తలుపులు మరింత విస్తృతంగా తెరుస్తోందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వృద్ధి, ఎగుమతులకు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాల్సిన అవసరాన్ని గోయల్ నొక్కిచెప్పారు. లక్ష కోట్ల డాలర్ల ఎగుమతుల లక్ష్యాన్ని భారత్ సాధించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనకు వివిధ రంగాలపాత్రనుగుర్తిస్తూకార్యాచరణరూపొందించినట్లు తెలిపారు. భారత్‌లోని 140 కోట్ల మంది ప్రజల్లో వస్తువులు, సేవలకు పెరుగుతున్న డిమాండ్ దేశీయ పరిశ్రమలకు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలకు పెరుగుతున్న డిమాండ్ సెమీకండక్టర్ కర్మాగారాలు సహా దేశీయ తయారీ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించగలదని చెప్పారు.

**పర్యాటకంతో ఉపాధి విస్తరణ**

పర్యాటక రంగంలో భారీగా ఉద్యోగాలు, కొత్త వ్యాపార అవకాశాలు సృష్టించే సామర్థ్యం ఉందని గోయల్ పేర్కొన్నారు. కృత్రిమ మేధ పర్యాటక ప్రచారాన్ని మరింత సమర్థంగా నిర్వహించేందుకు తోడ్పడుతుందని, అయితే ప్రత్యక్ష మానవ అనుభవాలకుఈరంగంలోప్రాధాన్యంకొనసాగుతుంద ని అన్నారు. భారతీయ వంటకాల సంపద, ప్రాంతీయ వైవిధ్యం కూడా అవకాశాలకు నిలయమని చెప్పారు. ఫిల్టర్ కాఫీ, రసం, ఇడ్లీ, దోస వంటి సంప్రదాయ ఆహార ఉత్పత్తుల సామర్థ్యాన్ని ప్రస్తావించారు. అనేక దేశాల్లో వృద్ధ జనాభా పెరుగుతున్న సమయంలో భారత్‌లోని యువ జనాభా ప్రత్యేక బలంగా నిలుస్తోందన్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో భారతీయ ఉద్యోగులకు ఉన్న డిమాండ్‌ను ప్రస్తావిస్తూ, అంతర్జాతీయ మార్కెట్లలో భారత నిపుణులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిజాయతీ, ఇతరుల పట్ల శ్రద్ధతో భారతీయ ఉద్యోగులు ప్రపంచవ్యాప్తంగా గౌరవం పొందుతున్నారని పేర్కొన్నారు.

కార్ల తయారీలో ప్రపంచ కేంద్రంగా ఎదుగుదల భారత్ ప్రపంచ కార్ల తయారీ కేంద్రంగా అవతరిస్తుందని గోయల్ విశ్వాసం వ్యక్తం చేశారు. దేశీయ మార్కెట్‌లో డిమాండ్ తగిన స్థాయికి చేరుకున్నప్పుడు అంతర్జాతీయ ఆటోమొబైల్ సంస్థలు భారత్‌లో తయారీని మరింత పెంచుతాయని అన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్‌నుంచికార్ల దిగుమతులకు అనుమతించిన కోటాలుప్రధానంగాఖరీదైనకార్లకు సంబంధించినవని, తక్కువ ధరల కార్ల విభాగాన్ని తెరవలేదని వివరించారు. తొలుత భారత మార్కెట్‌ను పరిశీలించి, అనంతరం పుణెలో తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసిన విలాసవంతమైన కార్ల సంస్థలను ఉదాహరణగా పేర్కొన్నారు.

ప్రపంచ మార్కెట్‌లో భారత్ పోటీతత్వాన్ని బలోపేతం చేయాలంటే నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. విధాన రూపకర్తలు, పరిశ్రమల ప్రతినిధులు, భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్), భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సమష్టిగా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రపంచస్థాయి నాణ్యత ప్రమాణాలను ఆచరణలో పాటిస్తే భారత్ పురోగతిని ఏ శక్తీ అడ్డుకోలేదని పేర్కొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం -ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12:**

దేశవ్యాప్తంగాఉన్నఎల్–నినోప్రభావంతోఎదురవుతున్న తీవ్ర పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలోని జల, ఇంధన వనరులను అత్యంత పొదుపుగా వాడుకోవాలని రైతులకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఎల్–నినో నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని, 2027 వరకు ఇలాంటి పరిస్థితులు కొనసాగవచ్చని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. వచ్చే జూన్, జులై మాసం వరకు రాష్ట్రంలో వర్షాలు వచ్చే పరిస్థితి కనిపించడంలేదని అన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో నీటి వనరులను కేవలం తాగునీటి సౌకర్యానికి మాత్రమే వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. మంచి నీటి ఎద్దడి, ఆహారర ధాన్యాల కొరత, పశువులకు దాన, నీటి సౌకర్యం కల్పించడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా పనిచేయాలని తెలిపారు. ఇప్పటికే, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా పనిచేస్తోందని, వ్యవసాయ, సంబంధిత శాఖల విశ్వవిద్యాలయాల వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, సలయాలతో చేపట్టాల్సిన చర్యలపై రైతులను చైతన్య పరుస్తున్నామని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు నష్టం కలిగే చర్యలను ప్రోత్సహించమని, పంట నష్టాలను తగ్గించే ప్రయత్నాలను చేపట్టామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న నీటిని కేవలం తాగునీటికి, పశువులకు నీటి వసతికి మాత్రమే వాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, రైతులు ఈ యాసంగిలో వరి, పత్తి పంటలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరుతడి పంటలు, తక్కువ సమయంలో పండే పంటలు పండించాలని, ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీపై అందచేస్తున్నామని స్పష్టం చేశారు. అతి తక్కువ సమయం, అతి తక్కువ నీటిని ఉపయోగించే ఆరుతడి పంటలనే వేసుకోవాలన్నారు. ఈ సంవత్సరం వేసవి తీవ్రత 50 సెంటి గ్రేడ్ కు చేరుకునే పరిస్థితి ఉందని తెలిపారు. ఇప్పటికీ, 315 మండలాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదయిందని వెల్లడించారు. నీటిపారుదల శాఖ, వ్యవసాయ, ఇంధన, పంచాయితీ రాజ్, పశు సంవర్ధక శాఖ, భూగర్భ జల వనరుల శాఖ, రెవిన్యూ తదితర శాఖలు ఎల్–నినో తీవ్ర పరిస్థితులపై రైతులను చైతన్య పర్చాలని తెలిపారు. అత్యవసర క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎల్ –నినో పరిస్థితులు, కేంద్రానికి ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని తీసుకెళ్లే అంశంపై చర్చిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు విస్తీర్ణం తగ్గిందని పేర్కొన్నారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు రబీలో పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల లభ్యతపై వాస్తవ పరిస్థితులను రైతులకు తెలియజేయాలని పేర్కొన్నారు.

**రానున్న 10 నెలలు తాగునీటికే ప్రాధాన్యం – సి.ఎస్ సంజయ్ జాజు**

రాష్ట్రంలో, గత వర్షాకాల సీజన్ తో పోల్చితే, ఈసారి దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదయిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదయిందని అన్నారు. రాష్ట్రంలోని కృష్ణా బేసిన్ లో 270 టి.ఎం.సి లకు బదులుగా 80 టి.ఎం.సి ల నీరు, గోదావరి బేసిన్ లో 150 టి.ఎం.సి లకు బదులుగా 100 టి.ఎం.సి ల నీరే వచ్చిందని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయానికి నీరు అందించే పరిస్థితి లేదని, రానున్న 10 నెలలు తాగునీటి సరఫరాను అందించడానికి తాము అత్యంత ప్రాధాన్య నిస్తున్నామన్నారు. అదేవిధంగా పశువులకు పశు గ్రాసం, నీటి వసతికి ప్రాధాన్యత నిస్తున్నామని అన్నారు. ఎల్–నినో పరిస్థితులనుఎప్పటికప్పుడు అంచనావేసి తగు మార్గదర్శకాలను అందించేందు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిల్లో ప్రత్యేకంగా వార్ రూమ్ లను ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి విభిజిరాంజి (ఉపాధి హామీ ) పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు వెల్లడించారు.

**భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి – వ్యవసాయ శాఖ కార్యదర్శి– సురేంద్ర మోహన్**

రాష్ట్రంలో భూగర్భ జలాల మట్టం రోజు రోజుకు పడిపోతున్నందున అతితక్కువ నీటిని ఉపయోగించుకునే ఆరుతడి పంటలనే వేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి అన్నారు. ఎల్ నినో ప్రభావంపై గత నాలుగు నెలలుగా రైతు నేస్తం ద్వారా రైతులను చైతన్య పరుస్తూనే ఉన్నామని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ రబి లో వారి, పట్టి పంటలను వేయొద్దని సూచించారు. బిందు సేద్యంతో పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చన్నారు.

**ఇప్పటికే 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు – వాతావరణ శాఖ**

ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదవడమే కాకుండా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయని వాతావరణ శాఖ అధికారి డా. స్రవంతి పేర్కొన్నారు. ఈ నవంబర్, డిసెంబర్ లలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుందని, 35 డిగ్రీలు ఉండాల్సిన ఉష్ణోగ్రతలు 37 కు అధికంగా నమోదయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ శని రుతుపవనాల ప్రభావం కూడా పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదని హెచ్చరించారు.

**దేశంలో ఎక్కడా కూడా విద్యుత్ అందుబాటులో లేదు – నవీన్ మిట్టల్**

ఎల్–నినో ప్రాభవం దేశవ్యాప్తంగా ఉన్న దృష్ట్యా విధ్యుత్ కొనుగోలు చేద్దామన్న ఎక్కడా కూడా అందుబాటులో లేదని రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని జలాశయాలలో నీటి లభ్యత లేనందువల్ల, గత సంవత్సరానికి పోల్చి చూస్తే, ఈ సంవత్సరం కేవలం 25 శాతం విధ్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతోందన్నారు. ఈ సెప్టెంబర్ 30 వ తేదీన గతంలో ఎన్నడూ లేనివిధంగా 19,892 మెగా వాట్ల రికారు స్థాయి విధ్యుత్ వినియోగం అయిందని వెల్లడించారు.

రాష్ట్రంలోని మేజర్ , మినార్ నీటి పారుదల ప్రాజెక్టులలో ప్రస్తుతం ఉన్న నీటిని 2027 జులై మాసం వరకు తాగు నీటి అవసరాలకు అందించేందుకు వీలుగా నిలువ చేస్తున్నామని నీటి పారుదల శాఖ ఈ.ఎన్.సి తెలిపారు. గత సంవత్సరం వివిధ ప్రాజెక్టుల ద్వారా 37.56 లక్షల ఎకరాలకు సాగునీరందింస్తే, ఈ సారి ఎల్–నినో ప్రభావంతో కేవలం 7 లక్షల ఎకరాలకు మాత్రమే నీరందించినట్టు పేర్కొన్నారు.

**రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ప్రణాళికలు – దాన కిషోర్**

ఎల్–నినో ప్రభావంతో తీవ్ర పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ తాగునీటి సరఫరాకు పకడ్బందీ ప్రణాలికను రూపొందిస్తున్నట్టు పంచాయితీ రాజ్, తాగు నీటీ సరఫరా ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ వెల్లడించారు. ఇప్పటికే , డిసెంబర్ మాసం వరకు ఏవిధమైన ఇబందులు లేకుండా నీటి సరఫరాను అందించగలుగుతామన్నారు. తిరిగి, డిసెంబర్ మాసంలో ప్రత్యామ్నాయ ప్రణాలికను ప్రకటిస్తామని, ప్రతీ అసెంబ్లీ నియోజకనికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి పరిస్థితులను సమీక్షిస్తున్నామని అన్నారు. ఉపాధి పనుల ద్వారా పశువులకు తాగు నీటి వసతులు, ఇతర పనులను పెద్ద ఎత్తున చేపడుతామని అన్నారు.

**రాష్ట్రంలో 1.39 కోట్ల జీవాలకు ప్రత్యేక ఏర్పాట్లు**

రాష్ట్రంలో 1.39 కోట్ల పశువులు, జీవాలున్నాయని, వీటికి పశుగ్రాసం, నీటి వసతులను కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబర్తి వెల్లడించారు. ఎమర్జెన్సీ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో మానిటరింగ్ సెల్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**4 రకాల పప్పు దినుసులు, 4 రకాల నూనె గింజల పంటలను వేయాలి – వ్యవసాయ శాస్త్ర వేత్తలు**

ఎల్ నినో ప్రభావం తో నీటి లభ్యత అత్యంత తాకువగా ఉన్నందున నీటిని తాకువగా ఉపయోగించే నాలుగు రకాల పప్పు దినుసులైన పేసర్లు, , మినుములు, శనిగలు, వేరు సెనగ లతో పాటు, సన్ ఫ్లవర్, నువ్వులు, కుసుమ ల ఆరు తడి పంటలను వేయాలని వ్యవసాయ శాస్త్ర వేత్తలు సూచించారు. వరి పంటను క్రాప్ హాలిడే గా చేయాలని అన్నారు. కూరగాయలను కూడా విస్తృతం గా వేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖ ఉన్నతాధికారులు, వాతావరణ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, పశు సంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు అల్లు అరవింద్ అభినందనలు - సినీ ప్రయాణంపై ప్రశంసలు



అక్టోబర్ 12 (ట్రైనెట్ న్యూస్):

సినీ రంగంలో పవన్ కళ్యాణ్ 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌తో కలిసి చేసిన తొలి సినిమా "అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి" నుంచి ఇప్పటి వరకు సాగిన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. మూడు దశాబ్దాల కాలం ఇంత త్వరగా గడిచిపోయిందా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సినీ రంగంలో పవన్ కళ్యాణ్ సాధించిన విజయాలను అభినందిస్తూ, ఆయన ఎంచుకునే ప్రతి మార్గంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సినిమాలకే పరిమితం కాకుండా సమాజం పట్ల పవన్ కళ్యాణ్‌కు ఉన్న దూరదృష్టిని కూడా అల్లు అరవింద్ ప్రశంసించారు. సినిమా రంగం వెలుపల కూడా ఆయన చేస్తున్న సేవలను, సమాజం కోసం అందిస్తున్న తన వంతు కృషిని అభినందించారు.

పవన్ కళ్యాణ్ సినీ ప్రయాణం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, మరోసారి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుకుంటూ తన ఆశీస్సులు అందించారు. సినిమా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న పవన్ కళ్యాణ్, ప్రస్తుతం సినీ రంగంతో పాటు ప్రజా

# అనన్య నాగళ్ల హిడి (వేర్ ది ఫీలింగ్) లాంచ్





నటిగా సూపర్ హిట్ సినిమాల్లో నటించిన అనన్య నాగళ్ల నూతనంగా హిడి పేరుతో కేవలం మహిళలకు ఉపయోగపడేలా క్లోతింగ్ బిజినెస్ ను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో అనన్య నాగళ్ల తో పాటు ఈటెల క్షమిత, సీనియర్ జర్నలిస్ట్ స్వప్న, శ్రీనీ ఇన్ఫ్రా శ్రీనివాస్, కోమటి శ్రీనివాస్ రావు, ప్రవంతి, శివ తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ... 'మహిళలు తన సొంత కాళ్ళమీద నిలబడాలని నేను ఈ హిడి ను ప్రారంభించాను, మహిళలు అన్ని ఏజ్ గ్రూప్ వాళ్ళు వేసుకొనే క్లోత్స్ హిడి ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటాయి. ఉమేన్స్ మాత్రమే ఈ ఆన్ లైన్ బిజినెస్ చేసుకొనే వెసలబాటును కల్పిస్తున్నాను, ఒక బిగ్గెస్ట్ ఫ్రాన్చేజ్ లాగా దీనిని ముందుకు తీసుకొని వెళుతున్నాను, దీనికి మీ అందరి సపోర్ట్ కావలి' అన్నారు.

# 'జో జో' కాషన్ 1.. ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను మెప్పించనున్న రూరల్ కామెడీ డ్రామా



కృష్ణ కమల్ , మహి హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న రూరల్ కామెడీ డ్రామా 'జో జో'. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రముఖ దర్శకుడు దేవకట్టా సమర్పణలో కిరణ్ జయ్ కుమార్ దర్శకుడిగా రూపొందుతోంది. విజయం బ్యానర్‌పై విజయ్ కృష్ణ లింగమనేని ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వైవిధ్యమైన చిత్రాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్న ఈ క్రమంలో 'జో జో' సినిమా ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది. సోమవారం కాషన్ 1 పేరుతో ఈ సినిమా కంటెంట్ ఏంటనే విషయాన్ని తెలియజేస్తూ ఓ వీడియో గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

https: / /youtu.be/SSoFCpFvZtE

రాయలసీమలోని జొన్నగిరి నేపథ్యంలో తెరకెక్కుతోన్న సినిమా. వర్షాలు పడినప్పుడు అక్కడ వజ్రాలు దొరుకుతాయనే వార్తలు మనం వినే ఉంటాం. ఆ పాయింట్‌ను ఆధారంగా చేసుకుని రూరల్ లవ్ స్టోరీగా కామెడీ టచ్‌తో మేకర్స్ 'జో జో' సినిమాను మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ కాషన్ వీడియో గమనిస్తే.. మనోభావాల బ్యాచ్ దూరంగా ఉండండి అనే క్యాప్షన్‌తోనే ఇది మొదలవుతుంది. వర్షం పడిన తర్వాత పొలంలో హీరో హీరోయిన్‌తో పాటు కొందరు వజ్రాలను వెతుకుతుంటారు. హీరోయిన్‌కు ఓ రాయి దొరకుతుంది. ఆమెను ప్రేమించే హీరో ఆమె దగ్గరకు వచ్చి మాట్లాడే ప్రయత్నం చేస్తాడు. అయితే ఆమె అతడ్ని ఓ బూతు మాటతో నోరు మూయించేస్తుంది. ఆ మాట విని హీరోతో పాటు.. అక్కడున్న హీరో ఫ్రెండ్ కూడా షాకవుతాడు. అయితే హీరో దాన్ని కూడా మోటు సరసం అంటూ కవర్ చేయటం.. చూస్తే నవ్వు తెప్పిస్తుంది. రా రస్టిక్ రొమాంటిక్ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. కాషన్ వన్ వీడియోతో సినిమాపై మేకర్స్ క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని టీమ్ తెలియజేసింది. నటీనటులు: కృష్ణ కమల్, మహి, మకరంద్ దేశ్‌పాండే, ఫణీంద్ర దేవరపల్లి, భాష, రాజు, సతీష్ దేవట్టె, శరత్, ప్రభావతి తదితరులుసాంకేతిక వర్గం:

సమర్పణ: దేవకట్టా-రచన, దర్శకత్వం: కిరణ్ జయ్ కుమార్

నిర్మాత: విజయ్ కృష్ణ లింగమనేని--నిర్మాణ సంస్థ: విజయం

మ్యూజిక్: మహేష్ శంకర్‌స్టోరి, స్క్రీన్ ప్లే, డైలాగ్స్: కిరణ్ జయ్ కుమార్సినిమాటోగ్రఫీ: రోహిత్ కుమార్

ఎడిటర్: మాధవ్ కుమార్ గుళ్ళపల్లిఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నాగి

పి.ఆర్.ఒ: నాయుడు-ఫణి(బియాండ్ మీడియా)

# అందరికీ నవదుర్గల అమ్మవారి ఆశీస్సులు కలగాలి



అక్టోబర్ 12 (ట్రైనెట్ న్యూస్):

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని నారాయణగూడ అమ్మవారి ఆలయంలో నేటి పూజా కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

భక్తుల కొంగుబంగారంగా, అర్చక స్వాముల నిత్య కైంకర్యాలతో విలసిల్లుతున్న ఈ ఆలయాన్ని దశాబ్దాలుగా తరచూ సందర్శిస్తున్నాను. కనీసం పక్షానికి ఒకసారి ఆలయ బాహ్య ద్వారం వద్ద భక్తులందరికీ దర్శనమిచ్చే సుందరమైన అమ్మవారి మూర్తికి వస్త్ర సమర్పణ చేసి, పూజలు నిర్వహిస్తూ వందనాలు అర్పిస్తున్నాను.

ఆలయ వార్షిక పూజా సేవల్లో అర్చక స్వాములకు సహ సలహాదారుగా సేవలందించడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. అమ్మవారి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నాను.

--- ఆధ్యాత్మికత సేవానిధి, సంస్కృతిరత్న డా. కె. ధర్మారావు

# "క్రేజీ కల్యాణం" ఒక హానెస్ట్ ఎంటర్ టైనర్, దసరా పండుగకు గన్ షాట్ హిట్ అవుతుంది – ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ లో 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ

' అక్టోబర్ 12 (ట్రైనెట్ న్యూస్):

నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ నెల 16న "క్రేజీ కల్యాణం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, బన్నీ వాస్, డైరెక్టర్ నందినీరెడ్డి ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

ప్రొడ్యూసర్ బన్నీ వాస్ మాట్లాడుతూ – నేను "క్రేజీ కల్యాణం" సినిమా చూశాను చాలా ఎంటర్ టైన్ చేసింది. ఈ పండుగకు ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ ఈ సినిమా చూస్తూ ఎంజాయ్ చేస్తారు. నరేష్, తరుణ్ భాస్కర్ తమ పర్ ఫార్మెన్స్ తో ఇరగదీశారు. ఈ సినిమా చూసి బయటకు వచ్చే ప్రేక్షకులకు ఇంటర్వెల్ సీన్ బాగా గుర్తుండిపోతుంది. అనుపమ అద్భుతంగా నటించింది. కేరళ నుంచి వచ్చి తెలుగు నేర్చుకుని తెలంగాణ యాసలో మెప్పించిన హీరోయిన్స్ లో సాయి పల్లవి తర్వాత అనుపమ ఉంటారు. ప్రొడ్యూసర్ జగన్ మోహన్ ప్యాషన్ తో ఈ సినిమా నిర్మించారు. సురేష్ బొబ్బిలి తెలంగాణ నుంచి వచ్చిన టెక్నీషియన్స్ లో ఆణిముత్యం. ఈ సినిమా మంచి విజయం సాధించి టీమ్ అందరికీ పేరు తీసుకురావాలి. అన్నారు.

ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ – ఈ ఈవెంట్ కోసం చెన్నై నుంచి వచ్చాను. ప్రొడ్యూసర్ జగన్ మోహన్ ఈ సినిమా చేస్తున్నప్పటి నుంచి ఈ మూవీ గురించి చెప్పాడు. మా బన్నీవాస్ చెప్పినట్లు ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంది. ఈ పండక్కి వస్తున్న పెద్ద సినిమాలతో పాటు ఈ సినిమా కూడా మంచి విజయం సాధించాలి. పెద్ద వాటితో పాటు చిన్న చిత్రాలు ఆదరణ పొందినప్పుడే ఇండస్ట్రీ కళకళలాడుతుంది. మొదటి సినిమా రిలీజ్ టైమ్ డైరెక్టర్ కు ఎంత టెన్షన్ ఉంటుందో తెలుసు. బద్రప్ప ఈ సినిమా టీజర్, ట్రైలర్ చూపించాడు. మంచి సినిమా చేశాడనే ఇంప్రెషన్ కలిగింది. అనుపమ తెలుగు నేర్చుకుని మా శతమానం భవతి సినిమాలోనే డబ్బింగ్ చెప్పుకుంది. ఆమె ఇప్పుడు తెలంగాణ యాసలో ఆకట్టుకునేలా నటించింది. రాజ్ వెడ్స్ రాంబాయి రిలీజ్ తర్వాత అఖిల్ రాజ్ ను పిలిచి మాట్లాడాను. అతనికి మంచి ఫ్యూచర్ ఉంది. తరుణ్ భాస్కర్ నటుడిగా, దర్శకుడిగా ఆకట్టుకుంటున్నారు. నరేష్ గారు ఎవర్ గ్రీన్ యాక్టర్. ఆయన తన నటనతో ఏడిపించగలడు, నవ్వించగలడు. సురేష్ బొబ్బిలి మా బలగం సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేశాడు. మా దేత్తడి సినిమాను కూడా మ్యూజికల్ గా హిట్ చేయబోతున్నాడు. ఈ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ – ఈ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. ఈ పండక్కి రెండు పెద్ద సినిమాలతో పాటు టపాకాయ్ లాంటి క్రేజీ కల్యాణం కూడా రిలీజ్ అవుతోంది. ఈ సినిమాను మీరు ఎంతగా ఎంజాయ్ చేయబోతున్నారో ట్రైలర్ కు మీరు ఇస్తున్న రెస్పాన్స్ చూస్తుంటేనే తెలుస్తోంది. తరుణ్ భాస్కర్ గురించి లాస్ట్ ఈవెంట్ లో నేను మాట్లాడలేదు. ఆయన ఏడాదికో సినిమా డైరెక్టర్ గా చేయాలనేది నా సలహా. మన తెలుగు వారికి సినిమా అంటే పిచ్చి. అందుకే కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వస్తుంటారు. జగన్ మోహన్ చాలా మంచి వ్యక్తి. సినిమాల ప్రొడక్షన్ వద్దు అని చెబుతూ ఉంటాను. కానీ ఆయన ప్యాషన్ తో మూవీస్ చేస్తున్నారు. ఈ సినిమా ఆయనకు పెద్ద సక్సెస్ ఇవ్వాలి. అలాగే ఈ చిత్రానికి నాలుగు ఫిల్లర్స్ లా నిలబడ్డారు నరేష్ గారు, అనుపమ, అఖిల్ రాజ్, తరుణ్ భాస్కర్. వీళ్లు ఇంత బాగా నటించారంటే డైరెక్టర్ బద్రప్ప విజన్ కనిపిస్తోంది. క్రేజీ కల్యాణం సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అఖిల్ సాయి మాట్లాడుతూ – మా సినిమాకు ప్రతి ఆర్టిస్ట్ బాగా సపోర్ట్ చేస్తున్నారు.



మా ప్రొడ్యూసర్ గారు ఈ సినిమా ప్రతి ఆడియెన్ కు రీచ్ కావాలని మంచి ప్రమోషన్ చేయిస్తున్నారు. మా చిత్రంతో ఆడియెన్స్ తో పాటు క్రిటిక్స్ ను పక్కా సంతృప్తి పరచబోతున్నాం. అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ – నేను వర్క్ చేసిన చిత్రాల్లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీ క్రేజీ కల్యాణం అవుతుందని చెప్పగలను. ఈ సినిమాకు ఈ దసరా సెలవుల్లో ప్రేక్షకులు కుటుంబాలతో కలిసి థియేటర్స్ కు వస్తారు. పెద్ద ఎత్తున ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. మా టీమ్ అంతా ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టబోతున్నాం. ఈ సినిమాకు రిలీజ్ రోజు నుంచి థియేటర్స్ దగ్గర హౌస్ ఫుల్ బోర్డ్స్ కనిపిస్తాయి. అన్నారు.

డైరెక్టర్ బద్రప్ప గాజుల మాట్లాడుతూ – మా మూవీ టీజర్ ను నందినీరెడ్డి గారు రిలీజ్ చేశారు. అప్పటి నుంచి పాజిటివ్ వైబ్ స్టార్ట్ అయ్యింది. ట్రైలర్ చూపించేందుకు దిల్ రాజు గారి ఆఫీస్ కు వెళ్లాను. ఒక దేవాలయంలా అనిపించింది. ఎన్నో గొప్ప సినిమాలు ఆ ఆఫీస్ నుంచి బయటకు వచ్చాయి. నేను కాలేజ్ చదివే రోజుల్లో మా క్లాస్ మేట్స్ అమ్మాయిలకు పెళ్లిల్లు చేసేవారు. వారి క్లాస్ మేట్స్ పెళ్లికి అతిథుల్లా వస్తే ఆ అమ్మాయి మాత్రం పెళ్లి కూతురిగా కనిపించేది. ఆ అమ్మాయిలకు కూడా తమ జీవితంలో ఏదో సాధించాలనే కోరికలు ఉంటాయి. కానీ అవన్నీ మనసులోనే ఉంచుకుని పెద్దల మాట మీద పెళ్లికి ఒప్పుకుంటారు. అలాంటి అమ్మాయి మనసులో కలిగే భావాలు ఏంటి అనే ఆలోచనే ఈ కథకు స్ఫూర్తి. మనం ఎన్ని కథలు రాసుకున్నా ప్రొడ్యూసర్ కు ఆ టేస్ట్ ఉండాలి. మా జగన్ మోహన్ అన్న నన్ను ఎంతో సపోర్ట్ చేశారు. తన కూతురు పెళ్లి జరిపించినంత ఘనంగా ఈ సినిమా నిర్మించారు. మా మూవీ రిలీజ్ కు సపోర్ట్ చేసేందుకు ముందుకొచ్చిన బన్నీ వాస్ గారికి థ్యాంక్స్. ఈ చిత్రానికి హీరో నరేష్ గారు. తరుణ్ భాస్కర్ గారితో వర్క్ చేయడాన్ని ఎంజాయ్ చేశాను. అనుపమ హుషారు పిల్ల. ఈ క్యారెక్టర్ కు బాగా సరిపోయింది. తన క్యారెక్టర్ లో సూపర్బ్ గా పర్ ఫార్మ్ చేసింది. అఖిల్ రాజ్ రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందే మా మూవీలో భాగమయ్యారు. సురేష్ బొబ్బిలి సంగీతం మా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ – మా డైరెక్టర్ బద్రప్ప ఒక సోదరుడిలా నాతో చాలా కాలంగా ట్రావెల్ అవుతున్నారు. ఈ సినిమాకు మంచి కథ, మంచి ఆర్టిస్టులు..ఇలా ప్రతీది ఒక అదృష్టంలా కుదిరింది. నరేష్ గారు, అనుపమ, తరుణ్ భాస్కర్, అఖిల్..ఇలా కథ ప్రతి ఒక్కరూ కథ విన్న వెంటనే సినిమా చేసేందుకు ముందుకొచ్చారు. ఇంటికి తండ్రి ఎలా పెద్ద దిక్కుగా ఉంటారో మా సినిమాకు నరేష్ గారు అలా పెద్ద దిక్కుగా నిలబడ్డారు. నరేష్ గారు ఈ సినిమాకు ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేను. అనుపమ ప్రాణం పెట్టి నటించారు. ఇందరు పేరున్న వాళ్లు మా మూవీలో నటించారంటే నేను ప్రొడ్యూసర్ గా లక్కీగా ఫీలవుతున్నా. సినిమా చూశాక మీరంతా నేను లక్కీ ప్రొడ్యూసర్ అనుకుంటారు. అఖిల్ రాజ్ ను విందు భోజనం సినిమాతో నేను హీరోగా లాంఛ్ చేశా. సినిమా కోసం చాలా కష్టపడేతత్వం ఉన్న హీరో అఖిల్ రాజ్. మా సినిమాకు సపోర్ట్ చేస్తున్న దిల్ రాజు గారికి, బన్నీ వాస్ గారికి, నందినీరెడ్డి గారికి థ్యాంక్స్. అన్నారు.

హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ – మా టీజర్ రిలీజ్ చేసిన తర్వాత ఎలాంటి పాజిటివ్ ఎనర్జీ వచ్చిందో ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ కు కూడా అలాంటి ఫీల్ కలుగుతోంది. మా మూవీ ట్రైలర్ కు మీరు ఇస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఈ నెల 16న మా మూవీ థియేటర్స్ లో గట్టి సౌండ్ చేయబోతోంది. ప్రేక్షకులంతా మా సినిమా చూస్తూ ఎంజాయ్ చేస్తారు. మీరంతా తప్పకుండా మా మూవీ చూసేందుకు థియేటర్స్ కు రావాలని కోరుకుంటున్నా. అన్నారు.

యాక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ – ఈ సినిమాలో బాలరాజు అనే పాత్రలో నటించాను. ఈ పాత్రలో నటించేందుకు మీలో చాలా మంది స్ఫూర్తిగా నిలుస్తారు. ఈ సినిమాలో నేను నటించాను అనేకంటే నటించాల్సివచ్చింది అని చెప్పాలి. ఈ సినిమాలో నటించడం సంతోషాన్నిచ్చింది. బాలరాజు చాలా అమాయకుడు. అతనికి లెక్కలు రావు. 30, 60, 90 మాత్రమే తెలుసు. బావిలో కప్పలా ఉంటే ఇతరుల్ని చూసి గ్లాసులో ఐసులా కరిగిపోవాలనుకుంటాడు బాలరాజు. నా క్యారెక్టర్ ను మీరు థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ – క్రేజీ కల్యాణం సినిమాలో నటించడం చాలా హ్యాపీగా ఉంది. నాకు బాగా నచ్చిన స్క్రిప్ట్ ఇది. ఈ కథ విన్న తర్వాత ఇలాంటి కథలో నేను భాగమవ్వాలని అనుకున్నాను. శతమానం భవతి తర్వాత అలాంటి సినిమా ఎప్పుడు చేస్తున్నారు అని అడిగేవారు. వారికి నా ఆన్సర్ ఈ సినిమా. ఆల్రెడీ మేము పండుగలా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. యాక్ట్రెస్ గా మంచి సంతృప్తిని మిగిల్చిన చిత్రమిది. ఎంటర్ టైన్ మెంట్, ఎమోషన్ తో ఆకట్టుకునే మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా క్రేజీ కల్యాణం మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. నేను తెలంగాణ యాసలో బాగా మాట్లాడనంటే కారణం మా డైరెక్టర్ బద్రప్ప. సినిమా ఔట్ పుట్ చూశాక మాలో కాన్ఫిడెన్స్ బాగా పెరిగింది. స్క్రిప్ట్ చెప్పినదాని కంటే డైరెక్టర్ బద్రప్ప బాగా రూపొందించారు. మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని నమ్ముతున్నా. సినిమాను కూడా ట్రైలర్ లాగే బాగా ఎంజాయ్ చేస్తారు. మా మూవీ ఈ నెల 16న రిలీజ్ కు వస్తోంది. తప్పకుండా మీ ఫ్యామిలీస్ తో కలిసి థియేటర్స్ కు వెళ్లండి. పండుగ ఉత్సాహాన్ని మా సినిమా రెట్టింపు చేయబోతోంది. అన్నారు.

'నవరసరాయ' డా.నరేష్ విజయ కృష్ణ మాట్లాడుతూ – క్రేజీ కల్యాణం సినిమా ఒక హానెస్ట్, ఆర్గానిక్ ఎంటర్ టైనర్. ఈ దసరా పండుగకు గన్ షాట్ లా హిట్ కాబోతోంది. మా సినిమాను ప్రీమియర్స్ నుంచే సెలబ్రేట్ చేసుకోబోతున్నాం. తెలంగాణతో పాటు ఏపీలోనూ ప్రేక్షకులతో కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. తెలంగాణ నేపథ్యంతో తెరకెక్కినా యూనివర్సల్ ఎమోషన్స్ ఉన్న సినిమా ఇది. హిందీలో రీమేక్ చేసినా ఆదరణ పొందే కంటెంట్ ఈ సినిమాలో ఉంది. నేను 300 చిత్రాల్లో నటించినా ఇది నా బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఉన్న సినిమా అని చెప్పగలను. నేను వర్క్ చేసిన ప్రొడ్యూసర్స్ లో జగన్ మోహన్ మోస్ట్ ప్యాషనేట్. డే 1 నుంచి మమ్మల్ని ఎంతో బాగా చూసుకున్నారు. అనుపమ తన నటనతో ఆకట్టుకుంటుంది. ఫన్, ఎమోషన్, లవ్, మ్యూజిక్ ఉన్న రోలర్ కోస్టర్ సినిమా ఇది. నేను, తరుణ్, అఖిల్, అనుపమ చేసిన క్యారెక్టర్స్ ను ప్రేక్షకులు బాగా ఇష్టపడతారు. బద్రప్ప టాలీవుడ్ కు మరో టాలెంటెడ్ రైటర్, డైరెక్టర్ గా పరిచయం కాబోతున్నాడు. అన్నారు.

నటీనటులు – 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, తదితరులు

టెక్నికల్ టీమ్

-------------------------------

కాస్ట్యూమ్ డిజైనర్ – జె.గాయత్రి దేవి
ఆర్ట్ డైరెక్టర్ – సాయి కదిర
ప్రొడక్షన్ డిజైనర్ – శ్రీపాల్ మాచర్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – అఖిల్ సాయి శ్రీమూర్తి
కొరియోగ్రాఫర్ – ఈశ్వర్ పెంటి
యాక్షన్ – డ్రాగన్ ప్రకాష్
లిరిక్స్ – గోరటి వెంకన్న, చైతన్య ప్రసాద్, కాసర్ల శ్యామ్
ఎడిటర్ – శ్రావణ్ కటికనేని
డీవోపీ – శ్యామ్ దూపాటి
మ్యూజిక్ – సురేష్ బొబ్బిలి
స్క్రీన్ ప్లే – శ్రీనివాస రవీంద్ర (ఎంఎస్ఆర్)
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కె మీడియా)
ప్రొడ్యూసర్ – బూసం జగన్ మెహన్ రెడ్డి
స్టోరీ, స్క్రీన్ ప్లే , డైలాగ్స్, డైరెక్షన్ – బద్రప్ప గాజుల

# ర్యాడిక్స్ సినిమాస్ బ్యానర్ నిర్మిస్తున్న "గోల్డ్ స్పాట్" మూవీ ఫస్ట్ సింగిల్ 'పరిచయమే..' రిలీజ్

అక్టోబర్ 12 (ట్రైనెట్ న్యూస్):

ర్యాడిక్స్ సినిమాస్ బ్యానర్ నిర్మిస్తున్న కొత్త మూవీ "గోల్డ్ స్పాట్". ఈ చిత్రాన్ని విజయకృష్ణ లింగమనేని ప్రెజెంట్ చేస్తున్నారు. ప్రొడ్యూసర్ రవితేజ పచ్చిపాల నిర్మిస్తున్న ఈ చిత్రంలో అభిషేక్, కాజల్ చౌదరి హీరో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు దుష్యంత్ కటికనేని ఈ సినిమాకు కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందిస్తున్నారు. శ్రీ చౌదరి ఇనగంటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. దుష్యంత్ దగ్గర వర్క్ చేసిన వేణు కార్తికేయన్ "గోల్డ్ స్పాట్" సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్ర మ్యూజికల్ ప్రమోషన్స్ బిగిన్ చేశారు.

ఈ రోజు "గోల్డ్ స్పాట్" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'పరిచయమే..' రిలీజ్ చేశారు. ఈ బ్యూటిఫుల్ మెలొడీని మ్యూజిక్ డైరెక్టర్ నరేన్ రెడ్డి కంపోజ్ చేసి సింగర్ తుషార నిలయతో కలిసి పాడారు. భార్గవ కార్తీక్ క్యాచీ లిరిక్స్ అందించారు. 'పరిచయమే..' సాంగ్ ఎలా ఉందో చూస్తే – 'ఓ మనసా అలుపే రాదు తలపున నీవుంటే, ఓ మనసా అదుపే లేదు



ఎదురుగ నీవుంటే, వేల వర్ణాల ఆమనిగా పూల గంధాల పుష్యమిగా, పరిచయమే చిరు కథగా మొదలవగా, పరిణయమే తదుపరిగా మిగిలెనుగా, పరిచయమే చిరు కథగా మొదలవగా, పరిణయమే తదుపరిగా మిగిలెనుగా....' అంటూ ప్రేమికులవుతున్న చిన్ననాటి స్నేహితులు రామ్, శాంత మధ్య స్వీట్ మెలొడీగా చిత్రీకరించిన ఈ పాట ఆద్యంతం ఆకట్టుకుంటోంది.

ఇప్పటికే రిలీజ్ చేసిన "గోల్డ్ స్పాట్" సినిమా గ్లింప్స్ మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షించి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది.

నటీనటులు – అభిషేక్, కాజల్ చౌదరి, తదితరులు

టెక్నీషియన్స్

-------------------

స్టంట్స్ – ఎం.హరికృష్ణ
కాస్ట్యూమ్ డిజైనర్ – పొలసాని శ్రీ సింధు
సౌండ్ డిజైన్ – సాయి మణీందర్ రెడ్డి
ఎడిటర్ – నరేష్ అడుపా
ప్రొడక్షన్ డిజైనర్ – పవన్ కల్యాణ్ యల్లపు
డీవోపీ – మహీ రెడ్డి
మ్యూజిక్ – నరేన్ రెడ్డి
కో ప్రొడ్యూసర్ – శ్రీ చౌదరి ఇనగంటి
సమర్పణ – విజయ్ కృష్ణ లింగమనేని
ప్రొడ్యూసర్ – రవితేజ పచ్చిపాలస్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ – దుష్యంత్ కటికనేని
డైరెక్షన్ – వేణు కార్తికేయన్
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

మంగళవారం , అక్టోబర్,13, 2026

www.trinetnews.com

# టీజీఎస్ ఆర్టీసీ బస్సుల్లో కొనసాగుతున్న దసరా రద్దీ

## ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా అదనపు బస్సు సర్వీసులు

**ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి : అధికారులకు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆదేశాలు**
**తొలి 3 రోజుల్లోనే కోటి నలభై లక్షల మంది ప్రయాణం.**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12 :
దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) నడుపుతున్న ప్రత్యేక బస్సు సర్వీసులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దసరా పండుగ రద్దీ నిర్వహణ మరియు అదనపు బస్సుల ఆపరేషన్లపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి సోమవారం అధికారులతో జూమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పండుగ వేళ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సర్వీసులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.
ఈ దసరా పండుగ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ రికార్డు స్థాయిలో సర్వీసులను నడుపుతూ మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించింది. గత ఏడాది (2025) దసరా తొలి మూడు రోజుల్లో 922 అదనపు బస్సులను నడపగా... ఈ ఏడాది అక్టోబర్ 9, 10, 11 తేదీలలో గతంతో పోలిస్తే 495 బస్సులు అదనంగా, అంటే మొత్తం 1,417 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు...
అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా దసరా పండుగ వేళ మహిళలకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. గత ఏడాది దసరా సమయంలో రోజుకు సగటున రూ. 13.02 కోట్లు ఆదా కాగా, ఈ ఏడాది దసరా రద్దీ సమయంలో మహిళలు రోజుకు రూ. 13.73 కోట్ల మేర ఆదా చేసుకోగలిగారు.
పండుగ ముందు రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వంత ఊర్లకు ప్రయాణమయ్యే వారి కోసం ఈ నెల 15, 16, 17 తేదీల్లో కూడా రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని అధికారులను ఎండీ వై. నాగిరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ మరియు ప్రత్యేక బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం యథావిధిగా అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.
ప్రయాణికులుముందస్తురిజర్వేషన్‌కోసంwww.tgsrtcbus.in వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చని, ఇతర వివరాలు మరియు ప్రయాణ సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో

# ఢిల్లీలో రహదారి దుమ్ము నియంత్రణపై సీఏక్యూఎం సమీక్ష

## అక్టోబరు 31లోగా పేరుకుపోయిన దుమ్ము, చెత్త తొలగించాలని ఆదేశం



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:
ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు రహదారి దుమ్ము నియంత్రణ, రోడ్ల సమగ్ర శుభ్రతపై ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) పరిధిలోని మొత్తం 12 జోన్ల చర్యలు, సన్నద్ధతను వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) సోమవారం సమీక్షించింది. కమిషన్ చైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రహదారులు, రోడ్ల పక్క ప్రాంతాలు, మధ్య డివైడర్లు, ఫుట్‌పాత్‌లు, బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన దుమ్ము, చెత్త, నిర్మాణ--కూల్చివేత వ్యర్థాల తొలగింపుపై ప్రధానంగా చర్చించారు.
అక్టోబరు 3న నిర్వహించిన తనిఖీల్లో ప్రజాపనుల శాఖ (పీడబ్ల్యూడీ) నిర్వహిస్తూ, ఎంసీడీ శుభ్రపరుస్తున్న పలు రహదారులపై అధిక దుమ్ము, నిర్మాణ వ్యర్థాలు కనిపించాయి. ఈ నేపథ్యంలో అక్టోబరు 7న జారీ చేసిన నోటీసులకు అనుగుణంగా కమిషన్ విచారణ నిర్వహించింది. గుర్తించిన లోపాలను సరిదిద్దేందుకు తీసుకున్న చర్యలు, సన్నద్ధతను వివరించాలని ఎంసీడీ కమిషనర్, 12 జోన్ల డిప్యూటీ కమిషనర్లను కోరింది. జోన్లవారీగా అధికారులు రహదారుల శుభ్రత, దుమ్ము నియంత్రణ, నిబంధనల అమలు చర్యలను వివరించారు. యంత్రాలతో రోడ్లను ఊడ్చడం, నీటిని చల్లడం, రహదారులను కడగడం, ప్రధాన రోడ్లు, అధిక కాలుష్య ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన దుమ్ము, పూడిక, శిథిలాలు, చెత్త, నిర్మాణ వ్యర్థాలను తొలగించి శాస్త్రీయ పద్ధతుల్లో పారవేస్తున్నట్లు వివరించారు.
ఈ పనులకు యాంత్రిక రహదారి శుభ్రపరిచే యంత్రాలు, నీటి స్ప్రింక్లర్లు, ట్యాంకర్లు, యాంటీ స్మాగ్ గన్లు, అధిక పీడనంతో నీటిని చిమ్మే జెట్టింగ్ యంత్రాలు, ప్రత్యేక పారిశుధ్య బృందాలను వినియోగిస్తున్నారు. ఫుట్‌పాత్‌లు, రోడ్ల అంచులు, డివైడర్లు, అంచు రాళ్ల వద్ద పేరుకుపోయే దుమ్మును తొలగించడంపైనా దృష్టి సారిస్తున్నారు.

**శీతాకాలానికి ప్రత్యేక కార్యాచరణ**

గుంతలు, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, చదును చేయని ప్రాంతాల్లో పక్కా ఉపరితలాల ఏర్పాటు, దుమ్ము ఎక్కువగా లేచే ప్రదేశాల్లో పచ్చదనం పెంపు వంటి చర్యలను అధికారులు వివరించారు. శీతాకాలానికి సన్నద్ధతలో భాగంగా ప్రత్యేక సమగ్ర శుభ్రత కార్యక్రమాలు, కాలుష్య తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక చర్యలు, నిర్మాణ వ్యర్థాల సేకరణ కేంద్రాల మెరుగైన నిర్వహణ, క్రమం తప్పని క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టనున్నారు.
బహిరంగంగా వ్యర్థాలను కాల్చడం, అనుచితంగా చెత్తను పారవేయడం, ఇతర కాలుష్య కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. పెండింగ్ మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి పీడబ్ల్యూడీ, ఢిల్లీ అభివృద్ధి సంస్థ, ఢిల్లీ జల్ బోర్డు, రైల్వేలు తదితర సంస్థలతో సమన్వయం అవసరమని పేర్కొంది.
నరేలా, పాత ఢిల్లీ, సివిల్ లైన్స్, రోహిణి, కేశవపురం, కరోల్‌బాగ్, దక్షిణ, ఆగ్నేయ, నజఫ్‌గఢ్, పశ్చిమ, షాహదరా దక్షిణ, షాహదరా ఉత్తర జోన్ల పనితీరును సమీక్షించారు.

**నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు**

దుమ్ము నియంత్రణ చర్యలను సమర్థంగా అమలు చేసి, రహదారుల శుభ్రతను నిరంతరం మెరుగుపరచాలని కమిషన్ స్పష్టం చేసింది. నిర్దేశిత చర్యల అమలులో లోపాలు కొనసాగితే తీవ్రంగా పరిగణిస్తామని, బాధ్యులైన సంస్థలు లేదా అధికారులపై న్యాయ విచారణకు చర్యలు చేపట్టడం సహా తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని హెచ్చరించింది. అందుబాటులోని యంత్రాలు, పారిశుధ్య సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించాలని, పని పరిమాణం, వాస్తవ అవసరాలకు అనుగుణంగా యంత్రాలను పెంచాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించింది. గుర్తించిన రహదారులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం, దుమ్ము, నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించడం, దెబ్బతిన్న రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వడం, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, పురోగతి సమీక్షలను బలోపేతం చేయాలని సూచించింది.
రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన దుమ్ము, చెత్తను అక్టోబరు 31, 2026లోగా తప్పనిసరిగా తొలగించాలని కమిషన్ పునరుద్ఘాటించింది. ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లో వాయు నాణ్యత మెరుగుదలకు అన్ని జోన్లు, సంబంధిత సంస్థలు కమిషన్ చట్టబద్ధ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది.

# తొలి బిమ్‌స్టెక్ హోంమంత్రుల సమావేశానికి భారత్ ఆతిథ్యం

## ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలు, సైబర్ ముప్పులపై సమష్టి పోరాటం: అమిత్ షా



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:
తొలి బిమ్‌స్టెక్ హోంమంత్రుల సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నామని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అక్టోబరు 13న న్యూఢిల్లీలో జరగనున్న ఈ సమావేశానికి హాజరయ్యే సభ్య దేశాల హోంమంత్రులు, ప్రతినిధి బృందాలకు ఆయన సాదర స్వాగతం పలికారు. సోమవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌లో అమిత్ షా ఈ సమావేశం ప్రాధాన్యాన్ని వివరించారు. ఉగ్రవాదం, దేశాల సరిహద్దులు దాటి జరిగే వ్యవస్థీకృత నేరాలు, మాదకద్రవ్యాలు, తీవ్రవాద భావజాల వ్యాప్తి, అక్రమ రవాణా, అక్రమ ఆర్థిక ప్రవాహాలు, సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు సభ్య దేశాల ఉమ్మడి సంకల్పాన్ని ఈ చారిత్రక సమావేశం చాటుతుందని తెలిపారు. దృఢమైన సమన్వయంతో మరింత సురక్షితమైన, బలమైన, భద్రత కలిగిన బిమ్‌స్టెక్ ప్రాంతాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని అమిత్ షా స్పష్టం చేశారు.

# న్యూఢిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ నాటకోత్సవం--2026

## తొమ్మిది దేశాల కళాకారుల భాగస్వామ్యం.. అక్టోబరు 14 వరకు ప్రదర్శనలు






న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:
'ఉమ్మడి కథలు--ఉమ్మడి భవిష్యత్తులు' ఇతివృత్తంతో బ్రిక్స్ నాటకోత్సవం--2026 సోమవారం న్యూఢిల్లీలోని జాతీయ నాటక పాఠశాల (ఎన్ఎస్‌డీ)లో ప్రారంభమైంది. భారత్ బ్రిక్స్ అధ్యక్షత--2026లో భాగంగా కేంద్ర సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల ఉత్సవం అక్టోబరు 14 వరకు కొనసాగనుంది. తొమ్మిది బ్రిక్స్ సభ్య, భాగస్వామ్య దేశాలకు చెందిన రంగస్థల కళాకారులు, పరిశోధకులు, విద్యార్థులు, సాంస్కృతికప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు. ప్రారంభోత్సవానికి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్, విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి, భారత్ బ్రిక్స్ షెర్పా సుధాకర్ దలేలా, ఎన్ఎస్‌డీ సంచాలకుడు చిత్తరంజన్ త్రిపాఠి, పాల్గొనే దేశాల రాయబారులు, దౌత్య ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.
న్యూఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం విజయవంతంగా ముగిసిన అనంతరం నిర్వహిస్తున్న ఈ ఉత్సవం భారత్ అధ్యక్షతలో మరో కీలక సాంస్కృతిక కార్యక్రమంగా నిలుస్తోంది. భారత్, థాయ్‌లాండ్, ఇండోనేషియా, రష్యా, ఇరాన్, వియత్నాం, దక్షిణాఫ్రికా, కజకిస్థాన్, ఇథియోపియాదేశాలుఇందులోభాగస్వాములయ్యాయి. నాటక కళ ద్వారా కళాత్మక, సాంస్కృతిక ఆదానప్రదానాలకు ఈ ఉత్సవం వేదికగా నిలవనుంది.

**సంస్కృతితో దేశాల మధ్య అవగాహన**

ఈ సందర్భంగా షెకావత్ మాట్లాడుతూ, విభిన్న ప్రయోజనాల మధ్య దేశాలు ముందుకు సాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పరస్పర అవగాహనకు, నిర్మాణాత్మక సంభాషణకు వేదికలు మరింత అవసరమని పేర్కొన్నారు. దౌత్యం దేశాల మధ్య చర్చలకు, ఆర్థిక సహకారం అభివృద్ధికి దోహదపడితే, సంస్కృతి సమాజాలు ఒకదానినొకటి అర్థం చేసుకునేందుకు తోడ్పడుతుందని అన్నారు. రాజకీయ సరిహద్దులకు అతీతంగా అనుబంధాలను ఏర్పరచే శక్తి సంస్కృతికి ఉందని, చరిత్రలు, భాషలు, సంప్రదాయాలు భిన్నమైనప్పటికీ బ్రిక్స్ నాటకోత్సవం దేశాల మధ్య సాంస్కృతిక బంధాలను బలోపేతం చేస్తుందని తెలిపారు.

**తొలి రోజు 'సముద్ర మంథన్' ప్రదర్శన**

ప్రారంభ రోజున ఎన్ఎస్‌డీ ప్రాంగణంలోని అభిమంచ్ ఆడిటోరియంలో 'సముద్ర మంథన్' నాటకాన్ని ప్రదర్శించారు. ఆసిఫ్ అలీ రచించిన ఈ నాటకానికి చిత్తరంజన్ త్రిపాఠి రూపకల్పన, దర్శకత్వం, సంగీతం అందించారు.
ఉత్సవ ప్రదర్శనలు ఎన్ఎస్‌డీలోని అభిమంచ్, సమ్ముఖ్ ఆడిటోరియాలతోపాటు కమానీ ఆడిటోరియం, ఎల్‌టీజీ ఆడిటోరియం, మేఘదూత్ థియేటర్‌లో జరగనున్నాయి. ఒక్కో టికెట్ ధర రూ.200గా నిర్ణయించారు. బుక్‌మైషో ద్వారా టికెట్లు అందుబాటులో ఉంటాయి.
పాల్గొనే దేశాల జాతీయ నాటక పాఠశాలలు, ప్రముఖ రంగస్థల సంస్థలు తమ ప్రదర్శనలను అందించనున్నాయి. రష్యా నుంచి రెండు నాటక బృందాలు పాల్గొంటుండగా, భారత్ రెండు నాటకాలను ప్రదర్శించనుంది. సంప్రదాయ, సమకాలీన, ప్రయోగాత్మక నాటక రూపాలతో ఆయా దేశాల భాషా వైవిధ్యం, సాంస్కృతిక దృక్పథాలు, సృజనాత్మక అభివ్యక్తులను ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు.

**కళాకారులతో వర్క్‌షాప్‌లు, చర్చలు**

ప్రదర్శనల అనంతరం మరుసటి రోజు ఉదయం దర్శకులు, నటీనటులు, సాంకేతిక బృందాలతో వర్క్‌షాప్‌లు, చర్చా సమావేశాలు నిర్వహించనున్నారు. కళాత్మక దృక్పథం, ప్రదర్శన సంప్రదాయాలు, నటనా పద్ధతులు, రంగస్థల సాంకేతికతపై చర్చలు, ప్రేక్షకులతో ముఖాముఖి, ఉమ్మడి అభ్యాస కార్యక్రమాలు ఉంటాయి. విభిన్న సంస్కృతుల గురించి నేర్చుకోవడం, విజ్ఞానాన్ని పంచుకోవడం, దీర్ఘకాలిక సహకారాన్ని పెంపొందించడం వీటి లక్ష్యం.
'స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' ఇతివృత్తంతో భారత్ 2026 బ్రిక్స్ అధ్యక్షతను చేపట్టింది. ప్రజలను కేంద్రంగా చేసుకున్న ఈ విధానంలో సాంస్కృతిక, సృజనాత్మక పరిశ్రమల సహకారం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం, సుస్థిరాభివృద్ధిలో సంస్కృతి పాత్రకు ప్రాధాన్యం ఇస్తోంది. కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన జాతీయ నాటక పాఠశాల ఈ ఉత్సవ నిర్వహణకు నోడల్ సంస్థగా వ్యవహరిస్తోంది. రంగస్థల ప్రదర్శనల ద్వారా దేశాల మధ్య సాంస్కృతిక అవగాహన, వృత్తిపరమైన ఆదానప్రదానాలు, ప్రజల మధ్య అనుబంధాలను బలోపేతం చేయడం ఈ ఉత్సవ ప్రధాన ఉద్దేశం.

# బన్సీలాల్‌పేట మెట్ల బావిలో సంగీత, నృత్యాల సందడి

## తరుణి 35 ఏళ్ల ప్రస్థాన వేడుకల్లో ఆకట్టుకున్న అభిజిత్ గుర్జాలే వయోలిన్ వాదనం









హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 11:
చారిత్రక బన్సీలాల్‌పేట మెట్ల బావి సంగీత స్వరాలు, నృత్య ప్రదర్శనలతో కళకళలాడింది. వస్త్ర సంస్థ తరుణి తన 35 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 'నైట్ అండర్ ది స్టార్స్' కార్యక్రమం వారసత్వం, సంగీతం, నృత్యం, సామాజిక అనుబంధాల సమ్మేళనంగా సాగింది.
సుమారు 300 ఏళ్ల నాటి అసఫ్‌జాహీ కాలం నాటి మెట్ల బావిని వెచ్చని కాంతులతో అలంకరించారు. మల్లెపూల పరిమళం, నక్షత్రాల కింద సాగిన కళా ప్రదర్శనలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు, సంగీత స్వరకర్త అభిజిత్ గుర్జాలే వాదన కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దాదాపు 200 చిత్రాలకు సంగీతపరమైన సేవలందించిన ఆయనకు ఏ.ఆర్. రెహమాన్ కేఎం కన్జర్వేటరీతో అనుబంధం ఉంది. ఆయన పలికించిన మధుర స్వరాలు పురాతన రాతి గోడలమధ్యప్రతిధ్వనిస్తూశ్రోతలనుఆకట్టుకున్నాయి.
శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందిన మేఘన, మృత్తికా ముఖర్జీ ప్రదర్శించిన సెమీ క్లాసికల్ నృత్య ద్వయంప్రేక్షకులనుఅలరించింది. వారిభావాభినయం, లయబద్ధమైన నృత్యం సంప్రదాయ కళా సౌందర్యాన్ని ప్రతిబింబించాయి. అతిథులు తమ అభిరుచికి అనుగుణంగా టోట్ బ్యాగులను రూపొందించడం, సుగంధ ద్రవ్యాలను తయారు చేసుకోవడం వంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చారిత్రక ప్రాంగణం, సంగీతం, పూల పరిమళం కలిసి ఆహ్లాదకరమైన అనుభూతిని అందించాయి. ఈ వారసత్వ ప్రదేశంలో తరుణి నిర్వహించిన తొలి కమ్యూనిటీ కార్యక్రమంగా 'నైట్ అండర్ ది స్టార్స్' ప్రత్యేకతను సంతరించుకుందని మార్కెటింగ్ హెడ్ ఊర్వశి కింగ్రాణి తెలిపారు.
తరుణి ప్రస్థానంలో భాగమైన సంస్కృతి, సంగీతం, నృత్యం, సామాజిక అనుబంధాలను అందరూకలిసి ఆస్వాదించేలా కార్యక్రమాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఫ్యాషన్‌కు మించి అర్థవంతమైన అనుభవాలను అందించాలన్న తరుణి దృక్పథానికి ఈ వేడుక ప్రతిబింబమని సీఈఓ దివేశ్ మాల్వే, బ్రాండ్ వ్యూహకర్త రియా మాల్వే తెలిపారు. చారిత్రక వారసత్వాన్ని సమకాలీన సంస్కృతితో అనుసంధానించడమే తమ ఉద్దేశమని చెప్పారు.
సంప్రదాయాలు, సంబంధాలు, విశ్వాసం పునాదిగా సాగిన 35 ఏళ్ల ప్రయాణానికి కృతజ్ఞతగా ఈ వేడుకను నిర్వహించినట్లు తరుణి పేర్కొంది. బన్సీలాల్‌పేట మెట్ల బావిలో కార్యక్రమం నిర్వహించడం ద్వారా వారసత్వ పరిరక్షణను ప్రోత్సహించడంతోపాటు కాలానికి నిలిచిన చారిత్రక కట్టడాల పట్ల గౌరవాన్ని చాటినట్లు తెలిపింది.

# ఓలేరులో పోలీస్ శాఖ భారీ కార్డెన్ సెర్చ్ - 44 వాహనాలు సీజ్

## .ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ముమ్మర తనిఖీలు





భట్టిప్రోలు, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 11:
భట్టిప్రోలు మండల పరిధిలోని ఓలేరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ నేడు విడుదల కానున్ననేపథ్యంలో బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ వి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో ముమ్మరంగా భారీ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. రేపల్లె డీఎస్పీ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో, వేమూరు సీఐ షేక్‌నషీద్ భాషా పర్యవేక్షణలో భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మూడు పోలీస్ స్టేషన్లకు చెందిన 40 మంది సిబ్బందిపాల్గొన్నారుఉదయం 5 గంటలకే గ్రామంలోని అన్ని దారులను పోలీసులు మూసివేశారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కొత్తగా గ్రామంలోకి వచ్చిన వ్యక్తులు, అద్దెకు ఉంటున్న వారి వివరాలు సేకరించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. రికార్డులు లేని, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి 42 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్ చేసి భట్టిప్రోలు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యగా
ఈ తనిఖీలు చేస్తున్నాం. గంజాయి, నాటుసారా, అక్రమమద్యం, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాం. ప్రజలు ఎవరూ భయపడవద్దు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100 లేదా 112 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తనిఖీల అనంతరం గ్రామ కూడలిలో వాహనదారులకుహెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్తప్పనిసరిగాఉండాలని, మద్యంతాగివాహనాలునడపవద్దని, మాదకద్రవ్యాలకుదూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ పత్రాన్ని భట్టిప్రోలు ఎస్ఐ కే అమీర్ చదివి అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ ఆపరేషన్ లో భట్టిప్రోలు ఎస్ఐ కె.అమీర్, కొల్లూరు ఎస్ఐ కె.కిషోర్ బాబు, వేమూరు ఎస్ఐ వి.శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



మంగళవారం , అక్టోబర్,13, 2026
www.trinetnews.com

## రవీంద్రభారతిలో మూడవ రోజు ఘనంగా బతుకమ్మ వేడుకలు..

### ఉత్సాహంగా ఆడి పాడిన మున్నూరుకాపు సంఘం మహిళలు ఇతర మహిళ సంఘాలు...



**-ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ -**
**--శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12 :**
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు రవీంద్రభారతిలో సోమవారం మూడవ రోజు ఘనంగా సాగాయి. ఈ వేడుకల్లో బండి పద్మజ నేతృత్వంలోని మున్నూరుకాపు సంఘం మహిళలు పాల్గొని, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా ఆడిపాడారుఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బతుకమ్మ పండుగ విశిష్టతను కొనియాడారు. ప్రకృతిని, పూలను పూజించే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.



మహిళలతో పాటు చిన్నారులు, కళాకారులు, వివిధ వర్గాల ప్రజలు ఈ సంబరాల్లో పాల్గొని బతుకమ్మ పాటలు, నృత్యాలతో రవీంద్రభారతి ప్రాంగణాన్ని కోలాహలంగా మార్చేశారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లలిత కళాతోరణంలో నేడు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12, 2026:**
తెలంగాణలో అక్టోబరు 10 నుంచి 18 వరకు జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ అక్టోబరు 12న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని లలిత కళాతోరణంలో ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తోంది.తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్ర సుసంపన్న సాంస్కృతిక వారసత్వాన్ని, ప్రకృతి పట్ల భక్తిని, ఐక్యతను, సమైక్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ముద్దపప్పు బతుకమ్మ వేడుకల ద్వారా తెలంగాణ ప్రత్యేక సంప్రదాయాలు, పండుగ వైభవాన్ని చాటుతూ వివిధ వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురానున్నారు.వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని పండుగ ఉత్సాహాన్ని పెంచుతున్నారు. వారి భాగస్వామ్యం తెలంగాణ సంప్రదాయాల పట్ల సాంస్కృతిక గర్వాన్ని చాటడంతోపాటు ఐక్యత, స్నేహభావం, సామాజిక



భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆచారాలు, సంప్రదాయాలు, కళా వారసత్వాన్నిప్రతిబింబించేసాంస్కృతికకార్యక్రమాలు, జానపద ప్రదర్శనలు నిర్వహించనున్నారు. రంగురంగుల పూల అలంకరణలు, బతుకమ్మలతో ప్రాంగణాన్ని ముస్తాబు చేసి సందర్శకులు, పాల్గొనేవారికి పండుగ వాతావరణాన్ని అందించనున్నారు.తెలంగాణ స్థానిక పండుగలు, సంప్రదాయ కళారూపాలు, సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం ఈ వేడుకల ప్రధాన



లక్ష్యమని పర్యాటక శాఖ పేర్కొంది. స్థానిక కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక కల్పించడంతోపాటు రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.
ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, సాంస్కృతిక అభిమానులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మపండుగ సౌందర్యాన్ని, సంప్రదాయాలను, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించాలని పర్యాటక శాఖ ఆహ్వానించింది.

## అసెంబ్లీ ప్రాంగణంలో అంబరాన్ని తాకిన బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడిన మహిళలు

**-పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 12 :**
బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక అని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం రోజు సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సంబరాల్లో శాసనసభ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్ పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. బంతి, చామంతి, గునుగు, తంగేడు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళా ఉద్యోగులు, సిబ్బంది చుట్టూ చేరి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ ఆడి పాడారు.



మహిళలంతా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయత, ఉత్సాహం మధ్య సాగిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం సోమవారం సాయంత్రం రంగురంగుల పూలతో, ఆడపడుచుల ఆనంద కోలాహలంతో కళకళలాడింది. బతుకమ్మ వేడుకల్లో శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు, శాసనసభ సెక్రెటరీ ఆర్. తిరుపతి, శాసనసభ, శాసన మండలి ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగువారి జీవనాడి కూచిపూడి

### తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొలేటి దామోదర గుప్తా











**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12:**
కూచిపూడి నాట్యం తెలుగువారి జీవనాడి అని తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొలేటి దామోదర గుప్తా అన్నారు. ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు, పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతిని పురస్కరించుకొని 'జయహో కూచిపూడి' పేరిట గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో భాస్కర ఆడిటోరియంలో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన దామోదర గుప్తా, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లయన్ డా. రమణరావు గ్లోబల్ ఈవెంట్స్, జై జవాన్ జై కిసాన్ జై కళాకార్, ఏబీసీ ఫౌండేషన్ తదితర సంస్థల సహకారంతో సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ వాటి పరిరక్షణకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పోటీ ప్రపంచంలోనూ తల్లిదండ్రులు తమ పిల్లలను కూచిపూడినాట్యంలోప్రోత్సహించడంసంతోషకరమని పేర్కొన్నారు.మిస్ గార్జియస్ ఇండియా విజేత అలీసియా జోసెఫ్ మాట్లాడుతూ, సంప్రదాయ కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జబర్దస్త్ నటుడు జి. నేహంత్ మోహన్ పాల్గొన్నారు.
సభకు ముందు నృత్య గురువులు దేవి శ్రుతి, ఆశ్రిత, సరోజ చంద్రలేఖ, ఎ. శ్రీదేవి, రేధి బిల్లకంటి శిష్య బృందాలు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## ఓయూలో 'రుద్రం' కలరి యుద్ధకళ ప్రదర్శన..

### మహిళల ఆత్మరక్షణే ప్రధాన లక్ష్యం..









**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 12 :**
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 'రుద్రం' పేరుతో నిర్వహించిన భారతీయ సంప్రదాయ యుద్ధకళ కలరి ప్రదర్శన ఆకట్టుకుంది. ఆర్ట్స్ కళాశాల మహిళా సాధికారత విభాగం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ స్వాతి, ప్రొఫెసర్ మాయాదేవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రం కలరి వ్యవస్థాపకులు రాఘవ్ ముఖుంద్, షర్మిల రాఘవ్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో కలరి ప్రదర్శన నిర్వహించడం గొప్ప అవకాశమని అన్నారు. మహిళల్లో ఆత్మరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు భారతీయ సంప్రదాయ యుద్ధకళల గొప్పతనాన్ని చాటిచెప్పడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రుద్రం కలరి విద్యార్థులు ప్రదర్శించిన యుద్ధకళ విన్యాసాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు ఆత్మరక్షణలో నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో పాటు భారతీయ సంప్రదాయ యుద్ధకళలపై అవగాహన పెంచుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గురువు ఆనంధన్ గురుకల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు











**యాదాద్రి, స్వర్ణగిరి, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 12:**
స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రిఉత్సవాలుఘనంగాప్రారంభమయ్యాయి. శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళ నృత్య సంస్కృతి సమష్టి, శ్రీ నటరాజ నృత్య సంగీత అకాడమీ సంయుక్తఆధ్వర్యంలోఈఉత్సవాలనునిర్వహిస్తున్నారు .భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. నృత్యం, సంగీతం తదితర కళారూపాలకు ప్రాధాన్యమిస్తూ కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళ నృత్య సంస్కృతి సమష్టి వ్యవస్థాపక అధ్యక్షుడు బి. నాగేంద్ర యాదవ్, శ్రీ నటరాజ నృత్య సంగీత అకాడమీ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ బి. దివ్యలక్ష్మి ఉత్సవాలను సమన్వయం చేశారు.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136